RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

**Published from Hyderabad, CIRCULATED THROUGHOUT TELANGANA STATE**

సంపుటి :31 సంచిక : 201 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: సోమవారం 23-02-2026 పేజీలు : 12 వెల: 1-00

## జూబ్లీహిల్స్‌లో ఫెరారీ బీభత్సం.. దెబ్బతిన్న మూడు కార్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి): హైదరాబాద్ జూబ్లీహిల్స్ మిగతా 2లో..

## మన టెక్నాలజీ చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి

### 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఏఐ సమిట ప్రపంచ దేశాలను ఆకర్షించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ సమిట్‌లో ముఖ్యంగా రెండు భారత ఆవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయని పేర్కొన్నారు. జంతువుల చికిత్సకు.. వాటిని ట్రాక్ చేయడానికి ఏఐను వినియోగించడం, భారత పురాతన గ్రంథాలు, జ్ఞానాన్ని సంరక్షించడానికి ఏఐను ఉపయోగించడం చూసి ప్రపంచ నేతలు ప్రశంసించారని ప్రధాని అన్నారు. ఆదివారం 131వ 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధన, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ సహా అభివృద్ధి చెందుతోన్న సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తూ భారత్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానిఅన్నారు. మన యువత తమ ఆవిష్కరణలతో దేశ కీర్తిని ఉన్నత శిఖరాలను తీసుకువెళ్లే శక్తిని కలిగి ఉందని ప్రశంసించారు. ఈ సదస్సు ద్వారా వివిధ దేశాల నేతలకు, టెక్ దిగ్గజాలకు మన యువత ప్రతిభను, నూతన ఆవిష్కరణలను స్వయంగా చూపించే అవకాశం లభించిందన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యతను దృష్టిలో పెట్టుకొని వస్తువుల ఉత్పత్తి, సేవలు ఉండాలని దేశంలోని తయారీదారులు, స్టార్టప్‌లకు సూచించారు. అలాగే సైబర్ నేరాలపై ప్రధాని మోదీ హెచ్చరించారు. డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**ఆ చిన్నారి నలుగురికి జీవనదాత**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ ను ప్రధాని గుర్తు చేసుకున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన తమ చిన్నారి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన ఆమె తల్లిదండ్రులను ప్రశంసించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. దీనివల్ల ఆ చిన్నారి నలుగురికి జీవనదాతగా మారిందన్నారు. ఇటువంటి ఘటనల వల్ల దేశంలో అవయవ దానంపై అవగాహన పెరుగుతోందన్నారు.



## గోదావరి జలాల వివాదం రాజకీయ రంగు పులుముకుంది

### దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి

**కన్నాయిగూడెం, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే వివాదమే ఉండేది కాదన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మిగతా 2లో..

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్ట్



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు అరెస్ట్ చేశారు. తార్నాకలోని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రెండు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో అక్కడికి వెళ్లేందుకు రామచందర్‌రావు యత్నించగా.. పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఆ తర్వాత కూడా ఆయన బయల్దేరడంతో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు నివాసం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు, భాజపా కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పలువురు భాజపా కార్యకర్తలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఏఐ సమిట్‌లోనూ కాంగ్రెస్ మురికి రాజకీయాలు

### యూపీలోని మేరఠ్‌లో బహిరంగ సభలో ప్రధాని మోదీ





**మేరఠ్, ఫిబ్రవరి 22:** దిల్లీలో నిర్వహించిన ఏఐ సమిట్‌లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసన చేపట్టడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. గ్లోబల్ ఈవెంట్ ఏఐ సమిట్‌ను కాంగ్రెస్ తన మురికి రాజకీయాలకు వేదికగా మార్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. యూపీలోని మేరఠ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఏఐ సమిట్‌లో విదేశీ అతిథులు కూర్చున్న వేదిక వద్దకు కాంగ్రెస్ నాయకులు అర్ధనగ్నంగా వచ్చి గందరగోళం సృష్టించారని తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రజల దృష్టిలో దిగజారారని.. ఇంకా ఇటువంటి పనులు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దేశాన్ని అప్రతిష్ఠపాలు చేసే పనిలో కాంగ్రెస్ తీరిక లేకుండా ఉందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈవిధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని ప్రధాని విమర్శించారు. రాజకీయ విభేదాల కంటే వారు వ్యక్తిగత శత్రుత్వంపైనే దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో తనను, తన తల్లిని అవమానించారని..ఇప్పుడు ప్రపంచ నేతల ఎదుట దేశాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం దేశపరువు తీయడానికి చూస్తున్నారని దుయ్యబట్టారు.

**అసలేం జరిగింది..?**

ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ యువజన విభాగమైన 'భారత యువజన కాంగ్రెస్ (ఐవైసీ)' కార్యకర్తలు నాటకీయ రీతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎగ్జిబిషన్ హాలు నంబరు-5లోకి ప్రవేశించిన దాదాపు 15 మంది కార్యకర్తలు.. చొక్కాలు విప్పి ఆందోళన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రానికి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న టీ-షర్ట్‌లు వారి చేతుల్లో కనిపించాయి. వారి చర్యల వల్ల కొంత సమయం పాటు సమావేశానికి అంతరాయం కలిగింది. అనంతరం భద్రతా సిబ్బంది వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

### అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహారెడ్డి అలియాస్ గంగన్నతోపాటు సుమారు 20 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు సమాచారం. ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసుల ఎదుట వారు లొంగిపోయినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. దేవ్‌జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీకి ఆయన నాయకత్వం వహిస్తున్నారు.

## సుప్రీం తీర్పు ఎఫెక్ట్..

### భారత్-అమెరికా చర్చలు రీషెడ్యూల్..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైన సంగతి తెలిసిందే. ఈ డీల్‌కు చట్టబద్ధంగా తుదిరూపును ఖరారు చేసేందుకు సోమవారం జరగాల్సిన చర్చలు వాయిదా పడ్డట్లు సమాచారం. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు ఫిబ్రవరి 23 నుంచి 3 రోజుల పాటు వాషింగ్టన్‌లో ఇరుదేశాల ప్రతినిధులు సమావేశం కావాల్సి ఉంది. కాగా ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు నేపథ్యంలోనే ఈ చర్చలను రీషెడ్యూల్ చేసినట్లు తెలుస్తోంది. ఇరు దేశాలకు అనుకూలమైన తేదీలలో ఈ చర్చలను తిరిగి నిర్వహించనున్నట్లు విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ ప్రకటనను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు ఇటీవల రద్దు మిగతా 2లో..

## దేశంలో దాడులకు ప్రణాళికలు.. ఉగ్రముఠా అరెస్టు



**చెన్నై, ఫిబ్రవరి 22:** దేశంలోని పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులకు కుట్ర పన్నినటు అనుమానిస్తున్న ఉగ్ర ముఠాను దిల్లీ పోలీసులు ఆదివారం తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో పాటు, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రసంస్థలతో వీరికి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అరెస్టు అయిన ఆరుగురిలో బంగ్లాదేశ్‌కు చెందిన వారు ఉన్నారని.. వారు నకిలీ ఆధార్ కార్డులను వాడుతున్నట్లు గుర్తించామన్నారు. పలు ఉగ్ర సంస్థల హ్యాండ్లర్లతో వీరు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అనుమానితులను మిజానూర్ రెహమాన్, మహమ్మద్ షబాత్, ఉమర్, మహమ్మద్ లిటాన్, మహమ్మద్ షాహిద్ మొహమ్మద్ ఉజ్జల్‌లుగా గుర్తించామన్నారు. మరోవైపు ఉగ్రవాదులతో సంబంధం ఉన్న ఇద్దరు అనుమానితులను బెంగాల్లో అరెస్ట్ చేశారు. విదేశీ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరు దేశంలో భారీ స్థాయిలో ఉగ్రదాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు దిల్లీ పోలీసులు తెలిపారు. వారి నుంచి 8 ఫోన్లు, 16 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫోన్‌లలోని డేటా ఆధారంగా దర్యాప్తు చేపట్టామన్నారు. ప్రజలను మతం పేరుతో రెచ్చగొట్టే విధంగా దిల్లీలోని బహిరంగ ప్రదేశాల్లో అతికించిన పోస్టర్ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్న క్రమంలో వీరిని గుర్తించామన్నారు. ఈ ఉగ్రముఠాతో సంబంధం ఉన్న మరికొందరి కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

## అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు.. పలువురి మృతి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఉగ్రవాదులే లక్ష్యంగా అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు చేపట్టింది. పాక్- అఫ్గాన్ సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో పలువురు అఫ్గాన్ పౌరులు మృతిచెందారు. ఇటీవల తమ దేశంలో జరిగిన ఆత్మాహుతి దాడుల నేపథ్యంలో దాడులు నిర్వహించినట్లు పాక్ పేర్కొంది. నంగర్హార్, పాక్టికా ప్రావిన్స్‌లలో శనివారం అర్ధరాత్రి దాటాక తమ పౌరుల నివాసాలపై పాక్ బాంబులతో దాడి చేసిందని, ఈ ఘటనలో డజన్ల కొద్దీ చనిపోయారని అఫ్గాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనను పాకిస్తాన్ ధ్రువీకరించింది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఏడు టెర్రరిస్ట్ క్యాంపులపై దాడులు చేపట్టినట్లు ఆ దేశ మిగతా 2లో..

**మొదటి పేజీ తరువాయిలు**

## జూబ్లీహిల్స్‌లో ఫెరారీ బీభత్సం.. దెబ్బతిన్న మూడు కార్లు

రోడ్ నెం.45లో రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా ప్రయాణిస్తున్న ఫెరారీ కారు డివైడర్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి.. రోడ్డుకు అవతల వైపు వస్తున్న కారుపైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో అవతలివైపు కారును మరో కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో మూడు కార్లు దెబ్బతిన్నాయి. ఫెరారీ ముందు భాగం నుజ్జునుజ్జయింది. ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి అపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం కారణంగా రోడ్ నెం.45లో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు.. పలువురి మృతి

సమాచారశాఖ మంత్రి తరూర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పాకిస్థానీ తాలిబాన్, దాని అనుబంధ సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఐసిస్ అనుబంధ గ్రూప్‌పై సైతం దాడి చేసినట్లు తరూర్ పేర్కొన్నారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో మసీద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని తామే చేసినట్లు ఐసిస్ ప్రకటించుకుంది. ఈ ఘటనలో 31 మంది పాక్ పౌరులు మృతి చెందగా, 161 మంది గాయపడిన విషయం తెలిసిందే.

## సుప్రీం తీర్పు ఎఫెక్ట్..

చేసింది. టారిఫ్‌లు చెల్లవంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తీర్పు వచ్చిన కొన్ని గంటల్లోనే ప్రపంచ దేశాలపై 10శాతం సుంకాలు విధించిన ఆయన.. తాజాగా వాటిని 15శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. మున్ముందూ చట్టబద్ధమైన టారిఫ్‌లను జారీ చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యంతో భారత్ చేసుకొన్న ట్రేడ్ డీల్ లో మార్పులు జరిగే అవకాశం ఉంది.

## రియల్ ప్రాజెక్టు ప్రకటనల్లో రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**నిబంధనలు ఉల్లంఘించిన అమేయ, వర్టెక్స్, గోద్రేజ్ ప్రాజెక్టులు ఆయా సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఇల్లు/ప్లాట్/యూనిట్ అమ్మకాలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రిజిస్ట్రేషన్ లేకుండా కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ముందస్తు ప్రకటనలు ఇచ్చి మోసం చేయద్దని ప్రమోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను తెలంగాణ రెరా అథారిటీ గట్టిగా హెచ్చరించింది.రెరా చట్టం ప్రకారం, 500 చదరపు మీటర్లు దాటితే మరియు8 కంటే ఎక్కువ యూనిట్లు కలిగి ఉన్న ప్రతి ప్రాజెక్టును ముందుగా తెలంగాణ రెరాలో రిజిస్టర్ చేయాలని, రెరా అథారిటీ ప్రాజెక్టు వివరాలను పరిశీలించి, రిజిస్ట్రేషన్ నంబరును మంజూరు చేసిన తర్వాతే ఆ నంబరు ద్వారా అమ్మకాలపై ప్రకటనలు చేయాలని మోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను సూచించింది. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ నంబరు పొందుపరచనిచట్టవిరుద్ధమైన ప్రకటనలు రెరా దృష్టికి రావడంతో ఆయా ప్రాజెక్టు సంస్థలకు రెరా అథారిటీ షోకాజ్ నోటీసులను జారీ చేసింది. గోద్రెజ్ ప్రాపర్టీస్, నవనామి ఎలివేట్ ప్రాజెక్టు, వర్టెక్స్ విరాట్ ప్రాజెక్టు, స్వర్గసీమ అమేయ ప్రాజెక్టు, తిరుమల హిల్స్ మొదలగు రియల్ ఎస్టేట్ కన్ స్ట్రక్షన్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. కొన్ని కన్ స్ట్రక్షన్ కంపెనీలు రెరా రిజిస్ట్రేషన్ నంబరును పొందుపరిచినప్పటికీ, ఆ ప్రకటన రెరా నిబంధనల మేరకు లేనట్టు గా అథారిటీ గుర్తించింది. స్వర్గసీమ కన్ స్ట్రక్షన్ వారి అమేయ ప్రాజెక్టు ప్రకటనలో అక్షరాల సైజు, ప్రాజెక్టు పూర్తిపేరు, లేఅవుట్ గా రిజిస్టర్ చేసి, ప్రకటన మాత్రం పూర్తి రెసిడెన్షియల్ ప్రాజెక్టుగా చూపిస్తూ కొనుగోలుదారులను తప్పు దోవ పట్టించడం లాంటి ఉల్లంఘనలను గమనించిన రెరా, ఆ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు

**కామారెడ్డి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు**

**మేడ్చల్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున ఈటల నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయన్ను ఇంట్లోనే నిర్బంధించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ని పరామర్శించేందుకు ఈటల రాజేందర్ కామారెడ్డి బయల్దేరారు. ఈ క్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈటలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఈటల తీవ్రంగా ఖండించారు. గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## మొబైల్ షాపులో షార్ట్ సర్క్యూట్

**అగ్నిప్రమాదంలో పది లక్షల ఆస్తి బుగ్గి**

**నల్లగొండ,ఫిబ్రవరి22(ఆర్ఎన్ఏ):** నల్గొండ జిల్లాలో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భారీ ఆస్తి నష్టం సంభవించింది. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి విఘ్నేశ్వర ఆటోమొబైల్ షాప్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. స్థానికులు.. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు, ÷ర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాప్‌లో నుంచి ఒక్కసారిగా పొగ వ్యాపించింది. కాసేపటికే మంటలు వేగంగా వ్యాపించడంతో షాపులో ఉన్న స్పేర్ పార్ట్స్, వాహనాలకు సంబంధించిన సామగ్రి అగ్నికి ఆహుతైంది. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే షాప్‌లో ఉన్న సామగ్రి పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.10 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావిస్తున్నారు. విద్యుత్ వైర్లలో లోపం వల్ల మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుంది

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు కట్టి ఉంటే సమస్య ఉండేది కాదన్నారు.“ ఇకనైనా ప్రాజెక్టులు పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలి. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగతా వాటిని పట్టించుకోలేదు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టుల నిర్మాణానికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉంది. మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదు. కాళేశ్వరం నిరుపయోగమైనా.. అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు, తీర్పు ఇచ్చారు. పదేళ్లు వాళ్లేం చేశారో, ఈ ప్రభుత్వం ఏం చేసిందో సభలో చర్చిద్దాం. పదేళ్ల అనుభవంతో వాళ్లు సూచనలు చేస్తే.. స్వీకరిస్తాం. జలాల విషయంలో ఏపీకి సహకరిస్తున్నామనేది పూర్తి అసంబద్ధం. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం. ప్రజలు, నీళ్ల విషయంలో కాదు. పలు ఎన్నికల్లో ప్రజల తీర్పు చూశాక కూడా బీఆర్ఎస్ నేతలు మారలేదు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించకపోవడం ప్రజల తప్పన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలను తప్పుపట్టడం మానేసి.. విజ్ఞతగా వ్యవహరించాలి. సీఎం కుర్చీ ప్రతీసారి వారసత్వంగా దక్కదు. తెదేపా, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున అవకాశం ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులు గాలికి వదిలేయం. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదు. నిపుణుల సూచన ప్రకారం మరమ్మతులు చేసి.. వినియోగంలోకి తెస్తాం. విపక్షం అసెంబ్లీకి వచ్చి గోదావరి జలాలపై సూచనలు చేస్తే స్వీకరిస్తాం. ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

**ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం... కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక**



**గౌహతి,ఫిబ్రవరి22(ఆర్ఎన్ఏ):** నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందు తున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు‘ అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు. రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

# మన టెక్నాలజీ చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి

**ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఏఐ సమిట ప్రపంచ దేశాలను ఆకర్షించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ సమిట్‌లో ముఖ్యంగా రెండు భారత ఆవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయని పేర్కొన్నారు. జంతువుల చికిత్సకు.. వాటిని ట్రాక్ చేయడానికి ఏఐను వినియోగించడం, భారత పురాతన గ్రంథాలు, జ్ఞానాన్ని సంరక్షించడానికి ఏఐను ఉపయోగించడం చూసి ప్రపంచ నేతలు ప్రశంసించారని ప్రధాని అన్నారు. ఆదివారం 131వ ‘మన్‌కీ బాత్’ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధన, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ సహా అభివృద్ధి చెందుతోన్న సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తూ భారత్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానిఅన్నారు. మన యువత తమ ఆవిష్కరణలతో దేశ కీర్తిని ఉన్నత శిఖరాలను తీసుకువెళ్లే శక్తిని కలిగి ఉందని ప్రశంసించారు. ఈ సదస్సు ద్వారా వివిధ దేశాల నేతలకు, టెక్ దిగ్గజాలకు మన యువత ప్రతిభను, నూతన ఆవిష్కరణలను స్వయంగా చూపించే అవకాశం లభించిందన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యతను దృష్టిలో పెట్టుకొని వస్తువుల ఉత్పత్తి, సేవలు ఉండాలని దేశంలోని తయారీదారులు, స్టార్టప్‌లకు సూచించారు. అలాగే సైబర్ నేరాలపై ప్రధాని మోదీ హెచ్చరించారు. డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆ చిన్నారి నలుగురికి జీవనదాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ ను ప్రధాని గుర్తు చేసుకున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన తమ చిన్నారి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన ఆమె తల్లిదండ్రులను ప్రశంసించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. దీనివల్ల ఆ చిన్నారి నలుగురికి జీవనదాతగా మారిందన్నారు. ఇటువంటి ఘటనల వల్ల దేశంలో అవయవ దానంపై అవగాహన పెరగుతోందన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

**పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం... కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి**

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ఆర్ఎన్ఏ):** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజూరు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. అయితే 2023 తరువాత మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం 2.0 లో రాష్ట్రం అధికారికంగా చేరింది.2024 ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం 2.0కు ఆమోదం తెలిపి, ఆవాస్-?2018 సర్వే నవీకరణ తర్వాత సాచురేషన్ పద్ధతిలో గృహాల మంజూరు చేయాలని నిర్ణయించినప్పటికీ, పాత డేటా ఆధారంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరాలకు ఇతర రాష్ట్రాలకు 1.19 కోట్ల గృహాలను కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఖఓఉజ 1.0 లో భాగస్వామ్యం కాకపోవడంతో 2018 పెండింగ్ డాటా లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారుల డేటాబేస్‌ను సిద్ధం చేసుకుంది. అయినప్పటికీ, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఆవాస్?2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని‘ మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.


**IN THE COURT OF THE HON” BLE II ADDL. JR. CIVIL JUDGE - CUM- XIII ADDL.METROPOLITAN MAGISTRATE, AT: RAJENDERANAGAR.**
**IN**
**O.S. No: 468 of 2026**

Between:
S. Mamatha Devi And Others **...Plaintiffs**
**And**
1. The Tahaildar Asifnagar Mandal,
2. All Concern **... Defendants**

WHEREAS the above-named Petitioner/ Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2.

You are i.e., D2 hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the **13th day of March 2026 at 10:30 O’ Clock** in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined experty.

**(BY ORDER OF THE HON’BLE COURT)**

**K. Ramesh Goud,**
**Advocate**
**H.No.5-7, Shanthinagar Colony,**
**Hydershakote Village Gandipet Mandal,**
**Ranga Reddy District- 500091.**


# ట్రైన్ ఎక్కుతూ కిందపడ్డ ప్రయాణికుడు

**తీవ్ర గాయాలతో మృతి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రైన్ ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిన వ్యక్తి.. తీవ్ర గాయాలతో మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపగా, రైల్వే ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు అనే వ్యక్తి సికింద్రాబాద్ నుంచి ఒంగోలు వెళ్లేందుకు స్టేషన్‌కు వచ్చాడు. సింహపురి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఎక్కాల్సి ఉండగా.. తొందరలో మరో ట్రైన్‌ను ఎక్కేందుకు ప్రయత్నించాడు. ట్రైన్ కదులుతున్న సమయంలో కాలు జారి ప్లాట్‌ఫామ్‌కు, ట్రైన్‌కు మధ్యలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలై మృతిచెందాడు. ఈ ఘటన మరోసారి రైల్వే ప్రయాణికులకు అప్రమత్తత అవసరాన్ని గుర్తు చేసింది. ట్రైన్ కదులుతున్న సమయంలో ఎక్కేందుకు ప్రయత్నించకూడదని, అలాంటి చర్యలు ప్రాణాపాయానికి దారి తీస్తాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లలో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. నాగరాజు మృతితో.. టుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శనివారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనమిచ్చారు. రాత్రి హంస వాహనంపై స్వామివారు ఊరేగారు. బ్రహ్మోత్సవాలు, వారాంతం కావడంతో యాదగిరిగుట్టకు భారీగా భక్తులు తరలివచ్చారు. కాగా, లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

## మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

**జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మంత్రి సీతక్క**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క అన్నారు. వారిని ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించారు. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సా ధికారతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు.


**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**( ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ )**

Truhome FINANCE

**రిజిష్టర్డ్ ఆఫీస్ :** శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, అల్వార్‌పేట, తేనంపేట చెన్నై-600018.
**ప్రధాన కార్యాలయము:** లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
**వెబ్‌సైట్ :** http://www.truhomefinance.in

**లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్**

ఈ క్రింద పేర్కొన్న ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు(చట్టం)లోని సెక్షన్13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది **20-02-2026** న దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంంగా స్వాధీన పరచుకున్నారు.

ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీవారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.

చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

**రుణగ్రహీతల పేరు మరియు చిరునామా**

1.శ్రీ రమిడి అంజిరెడ్డి, S/o శ్రీ రమిడి కళ్యాణి
2. శ్రీమతి రమిడి సుజాత S/o శ్రీ బోరంపేట మల్లారెడ్డి
ఇం.నెం. 7-22/ఎ/102, శ్రీమాన్షన్, బ్లాక్-ఎ, 102, 1వ అంతస్తు, మేడిపల్లి, పీర్జాదిగూడ దగ్గర, తులిప్స్ బార్ & రెస్టారెంట్ ఎదురుగా, పీర్జాదిగూడ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా 500039

**డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ**

డిమాండ్ నోటీసు తేదీ- 12-11-2025
డిమాండ్ నోటీసు మొత్తం రూ.1160873/- (పదకొండు లక్షల అరవై వేల ఎనిమిది వందల డెబ్బై మూడు మాత్రమే) 30-11-2025 నాటికి లోన్ ఖాతా నంబర్ SLPHHYDE0001410

**తనఖా ఆస్తి వివరాలు**

శ్రీ మాన్షన్, బ్లాక్-ఎ, మొదటి అంతస్తులో 910 చ.అ.ల విస్తీర్ణంలో ఉన్న సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.102, 30.75 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో కలిపి ఉంచారు ఇది రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, మేడిపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీలో కలదు. సర్వే నెం. 120లోని మొత్తం 1000 చదరపు గజాల భూమిలో ప్లాట్ నెం.లు సి22/1, సి22/2, సి22/3 మరియు సి22/4లలో నిర్మించబడుతున్నది మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి:
ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్ & మెట్లు
భూమి సరిహద్దులు: ఉత్తరం: 25’ వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నం. సి-22/5, పశ్చిమ ప్లాట్ నం. సి-1:

**రుణగ్రహీతల పేరు మరియు చిరునామా**

శ్రీమతి తేలు చందన w/o శ్రీ తేలు సురేష్
శ్రీమతి తేలు సురేష్ S/o శ్రీ తేలు సారంగం
ఇం.నెం. 17-2-64, బొమ్మలగుడి, కరీమాబాద్, వరంగల్, తెలంగాణ, ఇండియా 506002

**డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ**

డిమాండ్ నోటీసు తేదీ-12-11-2025
డిమాండ్ నోటీసు మొత్తం రూ. 748586/- (ఏడు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఆరు మాత్రమే) 30-11-2025 నాటికి లోన్ ఖాతా నంబర్ SHLHWRNG0001105

**తనఖా ఆస్తి వివరాలు**

వరంగల్ జిల్లా కరీమాబాద్‌లో ఉన్న 138 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి, పాత ఇంటి నెం: 17-2- 325 (భాగం), కొత్త ఇంటి నెం: 17-2-325/2, వరంగల్ కోట సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలో కలదు. సరిహద్దులు: పశ్చిమం: 15”0’ వెడల్పు రోడ్, ఉత్తరం: మార్గం & ఆ తరువాత సమ్మక్క ఇల్లు, దక్షిణం: దాత బహిరంగ స్థలంతో మిగిలిన భాగం ఇల్లు మామిడాల సుజాతకు బహుమతిగా ఇవ్వబడింది ఇం.నెం. 17-2- 325 (భాగం). తూర్పు: ఇతరుల బహిరంగ స్థలం. ఇది వరంగల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ (అర్బన్) పరిధిలో ఉన్నది.

**స్థలం: రంగారెడ్డి / వరంగల్**
**తేది: 20-02-2026**

**సం/-**
**అధీకృత అధికారి-ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**(ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

### అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

### కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(ఆర్ఎన్ఎ): ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

### సుంకాలు వెంటనే అమల్లోకి.... సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన... సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ... వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22(ఆర్ఎన్ఎ): ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్‌లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్‌హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్ అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్‌హౌస్‌లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్‌తో ట్రేడ్ డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?- పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్?-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.



# తిరుమలలో పెరిగిన రద్దీ

### దర్శనానికి 18 నుంచి 20 గంటలు... వేసవి రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రణాళిక

తిరుమల,ఫిబ్రవరి22(ఆర్ఎన్ఎ): తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో స్వామి వారి సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. కాగా శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. ఇదిలావుంటే త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవులకు రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్?అవుట్ ఎ÷-లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపా÷-టం÷-మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని, అలాగే 2026 జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు గుర్తు చేశారు.



# ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

### ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్
### నిఘా వర్గాల హెచ్చరికలు జారీ
### ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# ప్రధాని మోదీ రాజీపడ్డారు

### 18 రోజు వేచి ఉంటే ఏకపక్ష ఒప్పందం... ట్రేడ్ డీల్ ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22 (ఆర్ఎన్ఎ): అమెరికా విధించిన సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికాతో ఏకపక్ష, భారత వ్యతిరేక వాణిజ్య ఒప్పందం చేసేందుకు కేంద్రం తొందరపడిందని ఆరోపించింది. తొందరపాటు అనేది దెయ్యం పని అని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 2న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వాషింగ్టన్‌కు అర్ధరాత్రి ఫోన్ కాల్ ఎందుకు చేశారని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'అమెరికా సుప్రీంకోర్టు ట్రంప్ గ్లోబల్ టారిఫ్‌లను రద్దు చేసింది. భారత్ మరో 18 రోజులు వేచి చూసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఫిబ్రవరి 2న వాషింగ్టన్‌కు అర్ధరాత్రి కాల్ ఎందుకు? సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఎందుకు ఆగలేదు? జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే ప్రకటనలే కారణమా? జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రభావమా? గౌతమ్ అదానీకి సంబంధించిన అమెరికా క్రిమినల్ కేసా? లేక ఇవన్నీ కారణాలా? ఈ రోజు కాంగ్రెస్ వాదన సత్యమైంది. ప్రధాని నరేంద్ర మోదీ రాజీ పడ్డారు' అని పవన్ ఖేడా ఆరోపించారు. అమెరికాతో కుదిరిన ఏకపక్ష వాణిజ్య ఒప్పందాన్ని మోదీ ప్రభుత్వం పునఃసమీక్షించాలని కాంగ్రెస్ నేత రణదీప్ సుర్జేవాల్ అన్నారు. అమెరికా కొత్తగా ప్రతిపాదించిన సుంకాల స్థిరత్వం, భారత్‌పై వాటి వర్తింపును ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. '1977లో అమల్లోకి వచ్చిన ఐఈఈపీఏ కింద అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారం లేదని అమెరికా సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122, 1962 ట్రేడ్ ఎక్స్‌పాన్షన్ యాక్ట్ సెక్షన్ 232, 1974 ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 కింద ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్‌లు భారత్‌కు వర్తించవని కనిపిస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, ఈ సుంకాలు భారత్‌పై చట్టబద్ధంగా అమలవుతాయా? అమెరికా--భారత్ వాణిజ్య ఒప్పందం నిలబడుతుందా? రైతులు, చిన్న, మధ్యతరహా వ్యాపారులు, ఇంధన, డేటా నిపుణులు, ఆర్థికవేత్తలు వ్యతిరేకిస్తున్న ఈ ఒప్పందం నుంచి బయటకు రావడానికి మోదీ ప్రభుత్వం ధైర్యం చేస్తుందా?' అని సుర్జేవాలా ప్రశ్నించారు. సెక్షన్ 122 (ట్రేడ్ యాక్ట్, 1974) ప్రకారం 150 రోజులపాటు మాత్రమే 10శాతం టారిఫ్ విధించవచ్చని సుర్జేవాలా తెలిపారు. తరువాత అమెరికా కాంగ్రెస్ ఆమోదం అవసరమని, ఇది తాత్కాలిక చర్య మాత్రమే అని అన్నారు. ఇక సెక్షన్ 232 (ట్రేడ్ ఎక్స్‌పాన్షన్ యాక్ట్, 1962) -- జాతీయ భద్రతా కారణాలతో మాత్రమే టారిఫ్ విధించాలని పేర్కొన్నారు. 270 రోజుల్లో అమెరికా వాణిజ్య శాఖ సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని చెప్పారు. భారత ఎగుమతులు జాతీయ భద్రతకు ముప్పు కాదని వివరించారు. అలాగే సెక్షన్ 301 (ట్రేడ్ యాక్ట్, 1974) -- సంబంధిత దేశం అన్యాయ వాణిజ్య పద్ధతులు అనుసరించిందని దర్యాప్తు ద్వారా నిరూపించాలని చెప్పారు. భారత్‌పై అలాంటి దర్యాప్తు జరగలేదని ఆయన వివరించారు. ఇప్పుడు జాతీయ ప్రయోజనాలను రక్షించడానికి ప్రభుత్వం సిద్ధమా? అని సుర్జేవాలా ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ప్రశంసించారు. ట్రంప్ మొత్తం టారిఫ్ వ్యూహాన్ని కొట్టివేసిన అమెరికా సుప్రీంకోర్టుకు అభినందనలు తెలిపారు. కోర్టు భావజాల పరమైన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుంటే 6-3 తీర్పు అద్భుతమైన, స్పష్టమైన నిర్ణయని పేర్కొన్నారు. అంతేకాకుండా. అమెరికా చెక్స్ అండ్ బాలెన్సెస్ వ్యవస్థ ఇంకా పనిచేస్తుందని చురకలేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.ఇదిలా ఉండగా, అమెరికా 10 శాతం గ్లోబల్ టారిఫ్‌ను అమలు చేసింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రకారం భారత్ కూడా ఈ టారిఫ్ చెల్లించాల్సి ఉంటుందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ఇక సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రపంచ వాణిజ్యం, వ్యాపార సంస్థలు, వినియోగదారులు, ద్రవ్యోల్బణ ధోరణులు, గృహ ఆర్థిక పరిస్థితులపై విస్తృత ప్రభావం చూపే అవకాశముంది.



# బాగా నిద్రపోవడానికి కారణాలు ముఖ్యమైనవి

## - నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి టిప్స్



జీవనశైలి కోచ్ ల్యూక్ కౌటిన్హో ప్రకారం, "నిద్ర మన శరీరంలో ప్రతీ కణాలకు విశ్రాంతికి అవసరం అవుతుంది మరియు నిద్ర జీవితానికి సహజమైనది మరియు అవసరమైనది. మన శరీరానికి మరియు మనసుకు సహజమైన నిద్ర, విశ్రాంతి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. దానికి మందులు, కెఫిన్ లేదా సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికీ భర్తీ చేయలేవు. " 1. ఒక రోజు కూడా బాగా నిద్రపోకపోవడం మిమ్మల్ని ఆరోజంతా కష్టమైందిగా చేస్తుంది నిపుణుల ప్రకారం, మీకు మంచి నాణ్యమైన నిద్ర రాకపోతే ఆ రోజంతా కూడా మిమ్మల్ని నిద్రలేమి గురి చేస్తుంది. రాత్రిపూట నాణ్యమైన నిద్ర కోసం పగటిపూట నిద్రపోవడం సరిపోదు. నిద్ర తక్కువగా ఉండటం వల్ల మీరు రోజంతా అలసట, నీరసం,చిరాకు అనుభూతి చెందుతారు. 2. బాగా పని చేయడానికి బాగా నిద్రపోవడం ముఖ్యం రోజులలో మీరు మంచి నిద్ర పొందలేకపోతున్నారని తెలుసుకోండి, మరుసటి రోజు మీరు తాజాగా,శక్తివంతంగా అనుభూతి చెందడంలో విఫలమవుతారు మరియు ఇది మీ పని పనితీరుపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుంది.

3. వైద్యం , పునరుజ్జీవనం కోసం నిద్ర అవసరం మీరు నిద్రపోతున్నప్పుడు చాలా వైద్యం, కోలుకో వడం జరుగుతుందని కౌటిన్హో చెప్పారు. మీరు నిద్రను వదిలివేయడం ద్వారా లేదా బాగా నిద్రపోకుండా మీ శరీరానికి ఎక్కువ పనిభారం పెడుతారు. నిద్ర మీ మెదడుకు కొంత విశ్రాంతి సమయాన్ని ఇస్తుంది, తద్వారా అది మరుసటి రోజు సమర్థవంతంగా పనిచేయగలదు. అదేవిధంగా, ఇది మీ జ్ఞాపకశక్తిని పెంచుతుంది, కణాల పునరుజ్జీవనాన్ని సులభతరం చేస్తుంది. మరుసటి రోజు మీ శరీర మానసిక మరియు శారీరక పనిని సిద్ధం చేయడంలో సహాయపడుతుంది. ఈ విధులు లేకుండా, మీ శరీరం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమవుతుంది మరియు ఇది మీకు వ్యాధుల ప్రమాదాన్ని కూడా కలిగిస్తుంది. 4. బాగా నిద్రపోకపోవడం అనవసరమైన బరువు పెరగడానికి దారితీయవచ్చు మీకు మంచి నిద్ర రాని ప్రతిసారీ, మీ శరీరం మరుసటి రోజు శక్తి వనరుల కోసం చూస్తుంది. ఇది స్వయంచాలకంగా మీ కోరికలను పెంచుతుంది మరియు చక్కెర, జంక్ మరియు కంఫర్ట్ ఫుడ,షుగర్-లోడెడ్ ఎనర్జీ డ్రింక్స్ మీద కోరికలను పెంచుతుంది. దాంతో శరీరంలో అనవసరమైన బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. 5 నిద్ర సరిగా లేకపోవడం నిద్ర రుగ్మతలు మరియు ఒత్తిడికి దారితీస్తుంది నిద్ర సరిగా లేకపోవడం వల్ల ఆరోగ్య ఫలితం సరిగా ఉండదు. ఇది బరువు పెరగడం మరియు ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశ వంటి ఇతర మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. తీవ్రమైన నిద్ర రుగ్మతలు రక్తపోటు, సక్రమంగా లేని హృదయ స్పందన, బలహీనమైన రోగనిరోధక శక్తి మరియు ఒత్తిడి హార్మోన్ స్థాయిల పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంటాయి.

**మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి చిట్కాలు**

మీ పడకగదిలో సౌకర్యవంతమైన, హాయిగా ఉండే వాతావరణాన్ని స ృష్టించండి. ఇది నిద్రకు అనుకూలంగా ఉండాలి. మీ మంచం నిద్ర కోసం మాత్రమే ఉండాలి, ఇతర కార్యకలాపాలు కొరకు ఉండకూడదు. చదవడం, టీవీ చూడటం మరియు సోషల్ మీడియాను బ్రౌజ్ చేయడం కూడా మీ మంచం మీద చేయకూడదు. మంచం సమయానికి గంట ముందు మీకు టీవీ, మొబైల్ , లాప్ టాప్, సిస్టమ్ స్క్రీన్ చూడకూడదని నిర్ధారించుకోండి. స్క్రీన్ సమయం పెరగడం మీ నిద్ర నాణ్యతను ప్రభావితం చేస్తుంది.మీ నిద్రకు ముందే భారీ భోజనం తినడం మానుకోండి. రాత్రి భోజనం,మంచం సమయం మధ్య కనీసం రెండు గంటల ఖాళీ ఉండేలా చూసుకోండి.

**మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి చిట్కాలు**

రోజు ఆలస్యంగా కెఫిన్ తీసుకోకండి. రాత్రి బాగా నిద్రపోవడానికి పగటిపూట నిద్రపోకుండా ఉండండి. గాఢ నిద్ర కోసం స్థిర నిద్రవేళ దినచర్యను నిర్ధారించుకోండి. ప్రతిరోజూ ఒకే సమయంలో మేల్కొనండి మరియు నిద్రించండి. ఇది మీ నిద్ర చక్రం మీ సిర్కాడియన్ లయతో సమకాలీకరించడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది రాత్రి బాగా నిద్రించడానికి మీకు సహాయపడుతుంది.

రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయవద్దు ఎందు కంటే ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. ఈ చిట్కాలు మీ నిద్రను మెరుగుపరచడంలో సహాయపడకపోతే, ఈ చిట్కాలు మీ నిద్రను మెరుగుపరచడంలో సహాయపడకపోతే, వైద్యుడిని సంప్రదించండి.మీ మొత్తం ఆరో గ్యం, శ్రేయస్సులో బాగా నిద్రపోవడం ఒక ముఖ్యమైన భాగం అని అర్థం చేసుకోండి. మంచి నిద్ర లేకుండా, మీరు జీవితంలోని చాలా రంగాల్లో బాగా రాణించలేరు.

# వేసవి సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి సులభమైన హెయిర్ హక్స్



ప్రతి ఆరునెలలకోసారి జుట్టు చివర్లు కట్ చేయడం చాలా ముఖ్యం. మీ జుట్టు రాలేదని మీరు గమనించవచ్చు. జుట్టు కత్తిరించిన తర్వాత మరింత నిర్వహించగలుగుతారు. జుట్టుకు క్రమం తప్పకుండా నూనె రాయండి మన అమ్మలు, నానమ్మలు మన బాల్యం నుండి ఆరోగ్యకరమైన జుట్టుకు మంత్రాన్ని చెప్పారు, కాని మనం వాటి గురించి తెలుసుకోవడానికి , వినడానికి చాలా మొండిగా ప్రవర్తిస్తుంటాము. వేడి మీ జుట్టును దెబ్బతీస్తుంది మరియు వాటిని క్రమం తప్పకుండా నూనె రాయడం వల్ల అవి పోషకంగా మరియు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మీ నెత్తిమీద మరియు జుట్టు యొక్క పొడవుకు నూనెను సున్నితంగా వర్తించండి మరియు రాత్రిపూట వదిలివేయండి. ఉదయం మీ జుట్టుకు షాంపూ మరియు కండీషనర్తో తలస్నానం చేయాలి. మీరు కేవలం ఒక ఉపయోగంతో గణనీయమైన వ్యత్యాసాన్ని గమనించవచ్చు. జుట్టు చిట్లడం, జుట్టు రాలడం, ఫ్రిజ్ మరియు పొడిబారడం తగ్గించడానికి దీన్ని క్రమం తప్పకుండా చేయండి. మీ తలను కప్పుకోండి మీరు ఇంటి నుండి ఎక్కువ గంటలు, ముఖ్యంగా పగటిపూట బయటకు వెళ్ళినప్పుడు, మీ తలను కండువాతో కప్పడానికి ప్రయత్నించండి. ఇది వేడి కారణంగా ఇతర ఆరోగ్య సమస్యలను నివారించడమే కాక, మీ జుట్టును వేడి మరియు నష్టం నుండి కాపాడుతుంది. ధూళి, కాలుష్య కారకాలు మొదలైనవి కూడా మీ జుట్టు సమస్యలకు కారణం అవుతాయి. సహజమైన హెయిర్ మాస్క్ లు మీ చర్మం మరియు జుట్టును విలాసవంతం చేయడానికి మీ హెయిర్ ప్యాక్ లను సహజంగా ఉపయోగించుకోండి. మీ జుట్టుకు తరచూ గుడ్డు లేదా పెరుగు మరియు క్రీమ్ ఇతర సహజ హెయిర్ మాస్క్ లను వేయడం ప్రారంభించండి. ఇటువంటి సహజ హెయిర్ మాస్క్లు మీ జుట్టును పోషించుటకు మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి. చవకైన హెయిర్ స్పా రొటీన్ కోసం మీ వంటగదిలోని పదార్థాలను ఉపయోగించండి. సరైన సాధనాలను ఉపయోగించండి - మీరు మీ జుట్టును చాలా తరచుగా స్టైలింగ్ చేయకుండా ఉండాలి. అయితే, మీరు చేసినప్పుడు కూడా, మీరు సరైన సాధనాలను ఉపయోగించాలి. మీ స్టైలింగ్ సాధనాలను (స్ట్రెయిట్నెర్స్, కర్లింగ్ చేయడానికి ఉపయోగించే హీటింగ్ టూల్స్ చాలా ఎక్కువ ఉష్ణోగ్రతతో ఉండటం వల్ల జుట్టుకు హాని కలుగుతుంది. శుభ్రమైన హెయిర్ బ్రష్ లేదా దువ్వెన ఉపయోగించండి మరియు ప్రతి 6 నెలలకు ఒకసారి వాటిని మార్చండి. స్టైలింగ్ సాధనాల వేడి నుండి మీ జుట్టును సురక్షితంగా ఉంచడానికి హీట్ ప్రొటెక్షన్లను ఉపయోగించండి.

మనం వసంత రుతువులోకి ప్రవేశించినప్పుడు, వేసవి ఇంకేతో దూరంలో లేదు. వేసవి కాలంలో వాతావరణంలో వేడి వల్ల చీకాకు, కోపం వస్తుంది, ఇది మీ జుట్టును కూడా దెబ్బతీస్తుంది. ఈ సీజన్లో సన్స్క్రీన్ మీ చర్మాన్ని రక్షిస్తుంది మరియు చర్మం ఆరోగ్యంగా ఉంచడంలో మీకు సహాయపడుతుంది, మీ జుట్టు విషయానికి వస్తే జుట్టును రక్షించడానికి కవచం ఉండదు. దాంతో మీ జుట్టు పెళుసుగా మారుతుంది మరియు సులభంగా జుట్టు తెగిపోతుంది. వేసవి కాలంలో జుట్టు పొడిగా, రఫ్ గా మారుతుంది. ఎక్కువగా జుట్టు పొడటం సాధారణం. వేసవి కాలంలో మీ అందాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎటువంటి దుస్తులు ధరించాలనే ఆలోచనలో మీరు ఇప్పటికే ఉన్నట్లైతే, మీరు ఇప్పటి నుండి సిద్ధం చేసుకుంటారు. అయితే, అలాగే మీ జుట్టును కూడా జాగ్రత్తగా చూసుకోవడానికి ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైంది, ఒక నెల లేదా అంతకన్నా ఎక్కువ కాలం, ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగినప్పటికీ, అవి మంచిగా కనిపించగలవు. వేసవి కాలం మీ అందాన్ని మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం 5 హెయిర్ హక్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. చూద్దాం రండి.. హెయిర్ కట్ చేయండి మీరు మీ పొడవాటి జుట్టు అంటే మీకు ఎక్కువ ఇష్టమని మాకు తెలుసు, కాని మీరు వాటిని యుగాలలో కత్తిరించలేదనేది అవి రాలిపోవడానికి కారణం, మరియు చాలా తేలికగా బ్రేక్ అవుతాయి. మన జుట్టు మూలాల నుండి పెరుగుతుంది, జుట్టు చివరలు డ్రైగా మారి చిట్లిపోయే అవకాశం ఉంది, ఎక్కువ రోజులు జుట్టు కత్తిరించక పోవడం వల్ల జుట్టు చూడటానికి అందవిహీనంగా కనబడుతుంది. కాబట్టి మీ జుట్టు చూడటానికి అందంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి, కనీసం

# ఉదరం పొట్ట కరిగిపోవాలంటే ?

# రోజుకు గ్లాసు దోసకాయ రసం తాగాలి



బానపొట్ట ఎవరికి ఇష్టం ఉంటుంది? కానీ కొద్దిమంది మాత్రమే దానిని భరించగలరు. మన శరీరంలో పేరుకుపోయిన కొవ్వు మన పొట్ట చుట్టూ చేరి చాలా వికారంగా అందవిహీనంగా మార్చుతుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు కేంద్ర బిందువు అవుతుంది. శరీర సమతుల్యతను కాపాడుకోవడం కూడా చాలా అవసరం. పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తుంటాము. అయితే ఈ ఫ్యాట్ బర్నింగ్ లో కీరదోసకాయ ఒక అద్భుతమైన ఇంటి నివారణ అన్న విషయం మీకు తెలుసా. పొట్టచుట్టూ ఏర్పడ్డ కొవ్వు అనారోగ్యమే కాదు, అందాన్ని కూడా దిగజారుస్తుంది. కాబట్టి అలా జరగకుండా ఉండాలంటే ఇంట్లో సులభంగా తయారు చేసే కీరదోసకాయ జ్యూస్ ను ప్రయత్నించండి.

పొట్ట కొవ్వుకు కారణమేమిటి? నడుము చుట్టు కొవ్వు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. శరీరంలో నీటి శాతం, మలబద్ధకం, అధికంగా ఆహారం తీసుకోవడం, ప్రకోప ప్రేగు సిండ్రోమ్, ఉదర కొవ్వు నిల్వ, జీవరసాయన శక్తి, రసం హెచ్చుతగ్గులు, అధిక కొలెస్ట్రాల్ లేదా రక్తంలో గ్లూకోజ్ ముఖ్యకారణాలు. శరీరంలో పేరుకుపోయిన మలినాలను నిర్విశీకరణం చేయడం ఉదర కొవ్వును కరిగించడానికి, మొదట శరీరంలో పేరుకు పోయిన విష పదార్థాలను సాధ్యమైనంతవరకు నిర్విశీకరణం చేయాలి మరియు ఇది నిరం తరం జరగాలి. దోసకాయను ఆయుర్వేదంలో మూత్రవిసర్జనగా వందల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా దోసకాయ విత్తనాలలో, మూత్రవిసర్జన లక్షణాలు ఎక్కువగా ఉంటాయి మరియు శరీరంలోని నీరు పెద్ద మొత్తంలో నిల్వ చేసిన నీటిని విడుదల చేస్తుంది. ఇది కడుపు నొప్పిని తగ్గిస్తుంది మరియు కడుపు కండరాలను బలోపేతం చేస్తుంది. మలబద్ధకం ద్వారా పొట్ట చుట్టూ కొవ్వు బొడ్డు కొవ్వుకు మరో ప్రధాన కారణం మలబద్ధకం. నోటిలోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థను మలబద్ధకం నుండి రక్షించి, ప్రేగులను శుభ్రంగా ఉంచుతుంది మరియు మలబద్ధకం మరియు ఇతర వ్యాధుల నుండి కూడా రక్షిస్తుంది. కాబట్టి పొట్ట చుట్టూ కొవ్వు చేరకుండా ఉండాలనుకుంటే మలబద్ధకం సమస్య లేకుండా చూసుకోండి. కడుపులో మంట రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కడుపు మరియు ప్రేగు పూతల సాధారణంగా విరేచనాలు మరియు ఆమ్లత్వం వల్ల వస్తుంది. సాస్ లోని కొన్ని పోషకాలు కడుపు మరియు ప్రేగుల లోపలి భాగంలో సన్నని పొరను నిర్మించి మంట నుండి రక్షణ కల్పిస్తాయి.

కీరా జ్యూస్ తయారుచేసే విధానం బొడ్డు కొవ్వును కరిగించడానికి తేలికపాటి రసం తాగడం మంచిది. ఈ రసాలను రోజూ తీసుకోవడం వల్ల శరీర కాలుష్యాన్ని తగ్గించవచ్చు మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, బొడ్డు కొవ్వును కరిగించి స్థూలకాయానికి వీడ్కోలు చెప్పవచ్చు.



కీరా జ్యూస్ తయారుచేసే విధానం ఒక కప్పు నీటిలో ఎనిమిది నుండి పది పుదీనా ఆకులను వేసి మరిగించాలి. నీరు మరిగడం ప్రారంభమైన తర్వాత, దాన్ని తీయండి.ఐదు నిమిషాలు అలాగే ఉంచండి. కీరా జ్యూస్ తయారుచేసే విధానం మీడియం సైజు దోసకాయను పీల్ తీసి, పెద్ద ముక్కలుగా కట్ చేసి, బాగా కలపాలి. అందులోనే నిమ్మరసం రసం పిండాలి. ఇప్పుడు వేడి నీటిలో ఉడికించిన పుదీనా నీటిని కలపండి. ఒకటిన్నర లీటర్ల నీరు వేసి బాగా కలపాలి. మీకు నచ్చితే, తురిమిన అల్లం ఒక చిన్న చెంచా కలపవచ్చు. రోజంతా ఈ నీరు త్రాగాలి, లేదా రోజుకు మూడు సార్లు త్రాగండి మరియు రోజు చివరిలో పూర్తి చేయండి.

ప్రత్యామ్నాయ విధానం ... ఒక దోసకాయ, ఒక నిమ్మరసం, ఒక చెంచా అల్లం, కొన్ని కొత్తిమీర, రెండు పెద్ద చెంచాల రసం మరియు ఒక కప్పు నీరు రోజుకు రెండుసార్లు త్రాగాలి.

**గమనిక:** నిమ్మరసాన్ని ఒక స్పూన్ కలిపినప్పుడు, బరువు తగ్గించే ప్రయత్నాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయి. నిమ్మకాయ జీవరసాయన ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు శరీరం నుండి మలినాలను బహిష్కరించడానికి సహాయపడుతుంది.

# మేకప్ విషయంలో ఈ పొరపాట్లు ఎట్టి పరిస్థితిలో చేయవద్దు..



మేకప్ అనేది మహిళలకు వారి అందాన్ని పెంపొందించడానికి ఒక అద్భుతమైన మార్గం. ప్రతి స్త్రీకి ఒక కల ఉంటుంది, వారు నలుగురిలో ఉన్నప్పుడు అందంగా కనబడాలని అనుకుంటారు. అందరూ తమనే చూడాలని కోరుకుంటారు కాబట్టి ఆమె మేకప్ వేసుకోవడానికి ఇష్టపడుతుంది. కొంతమంది మేకప్ లేకుండా ఎప్పుడూ బయటికి వెళ్లరు. సినీ నటీమణులు కూడా దీనికి మినహాయింపు కాదు. ఆమె అందంలో సగం మేకప్ నుంచి వస్తుంది. కానీ మేకప్ వేసుకోవడం చర్మానికి మంచిది కాదు. మేకప్ పరికరాలలో లభించే కొన్ని హానికరమైన రసాయనాలు చాలా నష్టాన్ని కలిగిస్తాయి. మీరు మేకప్ చేయాలనుకుంటే మీరు చేయకూడని కొన్ని విషయాలను మేము మీకు చెప్పబోతున్నాము. దయచేసి దీన్ని చదవండి మరియు మేకప్ వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. శుభ్రపరచడం సరదా కాదు! మేకప్ తర్వాత మీరు బయటికి వెళితే, అప్పుడు దుమ్ము ఖచ్చితంగా ముఖం మీద పడుతుంది. ధూళి మరియు మలినాలు చర్మంపై పేరుకుపోతాయి. చర్మాన్ని శుభ్రపరచడం చాలా అవసరం. మీకు అవసరమైతే ముసుగు ఉపయోగించవచ్చు. మేకప్,శుభ్రపంచడం చర్మం పై పొరకు రక్షణ కల్పిస్తుంది. దుమ్ము మొటిమలకు కారణమవుతుంది. చర్మ సంరక్షణలో మేకప్ బాహ్య కారకం. ఇది దుమ్ము ధూళీ ఎదుర్కోవడానికి బాహ్య మూలకం. మేకప్ చర్మం యొక్క రంధ్రాలపై తిష్టవేసి మొటిమలకు కారణమవుతుంది. నిద్రించే ముందు మేకప్ తొలగించాలి నిద్రించే ముందు ముఖం మీద మేకప్ తొలగించడం అసౌకర్య అనుభూతి. మంచం, దిండు మరియు దుప్పటి ఇవన్నీ కూడా దుమ్ము ధూళీ ఎంతో కొంత ఉంటుంది. వీటిని రాత్రి సమయంలో మనం ఉపయోగించడం వల్ల ముఖంపై ఉన్న మేకప్ తోపాటు చర్మానికి హాని కలుగుతుంది. ఆ సమయంలో ఎక్కువ మేకప్ ఉంటే, అప్పుడు ఫౌండేషన్, లిప్ స్టిక్ పై ఉన్న బ్యాక్టీరియా లేదు దుమ్ము ధూళీ మీ పార్ట్నర్ కు కూడా వ్యాపిస్తుంది మరియు మీకు ఇబ్బందికరంగా అనిపించవచ్చు. అదేవిధంగా, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. మేకప్తో సంబంధం ఉన్న ఆయిల్ కంటెంట్ చర్మంలో మొటిమలకు కారణమవుతుంది. కొందరు తమ మొదటి డేట్ కు మేకప్ వేసుకోవాలని కోరిక కలిగి ఉండవచ్చు. మీ జీవిత భాగస్వామి మిమ్మల్ని మెచ్చుకుంటే ఈ కృత్రిమ సౌందర్యం అవసరం లేదు. జిమ్కు మేకప్ అవసరం లేదు వ్యాయామశాలకు వెళ్లి వ్యాయామం చేయడం చాలా చెడ్డ ఆలోచన. వ్యాయామం చేసేటప్పుడు అధిక చెమట (మీరు జలనిరోధిత అలంకరణ ధరిస్తే చింతించకండి). కానీ ఇది ఖచ్చితంగా చర్మానికి మంచిది కాదు. ఎందుకంటే ఇది చర్మంలో మొటిమలకు కారణమవుతుంది. వ్యాయామం చర్మాన్ని వేడి చేస్తుంది, సెబమ్ను మ ృదువుగా చేస్తుంది. రంధ్రాలను చర్మంలో మిళితం చేస్తుంది. దీనివల్ల ముఖం మీద మొటిమలు, బొబ్బలు వస్తాయి. ఎక్కువసేపు విమానంలో ప్రయాణిస్తే ఇది స్వల్ప-దూర విమాన ప్రయాణం అయితే మేకప్ సమస్య ఉండదు. మీరు సుదీర్ఘ ప్రయాణాన్ని కలిగి ఉంటే, మీరు నిద్రపోతున్నందున మీరు మేకప్ ధరించకూడదు. మేకప్ చేయవద్దు ఎందుకంటే ఇది విమానం క్యాబిన్ చర్మంలోని తేమను ఎక్కువగా గ్రహిస్తుంది. ఇది నిర్జలీకరణానికి కారణమవుతుంది. చర్మ సంరక్షణకు విమానంలో సమయాన్ని ఉపయోగించండి. మీరు ముసుగులు మొదలైనవి ఉపయోగించరు. ఇది మీ చర్మానికి మరింత నష్టం కలిగిస్తుంది.

# పర్యావరణ న్యాయంలో మీడియా పాత్ర రౌండ్ టేబుల్ సమావేశం

**మన బిక్నూర్ ప్రాంత పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్న ఫార్మా కంపెనీల తీరుపై స్పష్టంగా వివరించడం జరిగింది**

**దీనికి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రజల తరపున పోరాడడం శుభసూచికమని చెప్పడం కూడా జరిగింది**

**కామారెడ్డి/హైదరాబాద్ ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ ప్రతినిధి):** హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన "పర్యావరణ న్యాయంలో మీడియా పాత్ర" రౌండ్ టేబుల్ సమావేశం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో మేధావులు, మీడియా మిత్రులు, ఫార్మా ఎక్స్‌పర్ట్స్, సీనియర్ సైంటిస్టులు, పర్యావరణ కార్యకర్తలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. భిక్కనూరు ప్రాంతం నుండి మహిపాల్, మోహన్ పాల్గొనడం జరిగింది. కొత్తగా ఏర్పడ పోయే కంపెనీ యొక్క ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున సంఘటితమైరు అనేది ఈ ప్రెస్ క్లబ్ లో వివరించడం జరిగింది. దానితో పాటు మిగతా మీడియా వాళ్ళు కూడా అనేక రకాలుగా సపోర్ట్ చేశారని చెప్పడం కూడా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానంగా ఫార్మా కంపెనీల వల్ల కలుగుతున్న పర్యావరణ నష్టం, విషవాయువుల వ్యాప్తి, భూగర్భ జలాల కలుషీకరణ, ప్రజల ఆరోగ్యంపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను లోతుగా విశ్లేషించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ జీవనాధారాలను, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చేస్తున్న న్యాయపోరాటానికి బలమైన మద్దతు అవసరమని స్పష్టం చేశారు.



**మీడియా పాత్రపై ముఖ్యాంశాలు:** మీడియా లేకపోతే ప్రజల సమస్యలు వెలుగులోకి రావు. మీడియానే ప్రజల గొంతుక. ఫోర్త్ ఎస్టేట్‌గా మీడియా ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రధాన శక్తి. పర్యావరణ అన్యాయాలను బయటపెట్టడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు తరాల జీవితం కోసం మీడియా నిరంతరం కృషి చేయాలి. ప్రజలు న్యాయపోరాటం చేస్తున్నప్పుడు, ఆ పోరాటానికి దిశానిర్దేశం ఇచ్చేది మరియు ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేది మీడియానే. ఫార్మా కంపెనీలు అభివృద్ధి పేరుతో వస్తున్నా, అవి పర్యావరణ ప్రమాణాలను పాటించకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తుతుందని స్పష్టంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు నిపుణులు సూచించినది ఏమిటంటే --- అభివృద్ధి అవసరం ఉన్నా, అది పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకునేలా ఉండకూడదు. పరిశ్రమలు రావాలంటే కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు, పారదర్శకత, ప్రజల అనుమతి తప్పనిసరి. మొత్తంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది: ప్రజల ఆరోగ్యం ముందు, లాభాలు తరువాత. పర్యావరణ న్యాయం కోసం మీడియా–ప్రజలు కలిసి ముందుకు సాగాలి. ఈ పోరాటంలో మీడియా పాత్ర గొప్పది, అవసరమైనది, బాధ్యతాయుతమైనది. పర్యావరణ పరిరక్షణే నిజమైన అభివృద్ధి అనే భావనతో అందరూ ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి టిపిజేఏసీ కో కన్వీనర్ కన్నెగంటి రవి , దిలీప్ కుమార్, కొండలరావు,నారాయణ రావు, డాక్టర్ ఎస్ .కే.హసీనా, డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు, ఆర్ ఎస్ శర్మ, పని కుమార్, అక్షదీప్ ఫౌండేషన్ సందీప్, దత్త చీఫ్ ఇంజనీర్, క్లైమేట్ చేంజ్ కారుణ్య, డాక్టర్ పి శ్రీనివాసరావు రవి పతి శిరీష్ కుమార్ మీ వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మిత్రులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

# "మానవత్వం మంటల్లో"



పొట్టకూటి కోసం
పది రూపాయల బన్
అమ్మే
చిన్న చేతుల్లో
ఎంత పెద్ద స్వప్నమో దాగి ఉంది.
ఆ బన్ వేడి కమ్మదనంలో
అమ్మ కష్టం వాసన ఉంది,
నాన్న చెమట చుక్కల రుచి ఉంది,
బిడ్డల ఆకలికి ఓ చిన్న సమాధానం ఉంది.
పట్టణ వీధి మూలన
చెక్కబండి పైన పేర్చిన బన్లు
పండుగల కంటే పవిత్రం
ఎందుకంటే అవి ఆకలి తీర్చేవి.
కానీ
మనసుల్లో మంటలు రగిలితే
ఆ బన్ల వేడి కంటే
ద్వేషపు మంటలే ఎక్కువ కాలుస్తాయి.
మతం పేరుతో
మనం గీసుకున్న గీతలు
మన హృదయాల్ని రెండు ముక్కలయ్యేలా చేశాయి.
ఆ గీతలపై
రక్తం చిందింది
మనుషులదే.
ఎవరి దేవుడు
గొప్పవాడో అనే
వాదనలో
మనిషి విలువ చిన్నబోయింది...
ప్రాణం కంటే పెద్దదేముంది..?
అది కూడా మతం అడుగుతుందా..?
పది రూపాయల బన్ అమ్మినవాడు
ఏ మతం అడిగాడా..?
"నీ పేరు ఏమిటి..?" అని కాదు,
"నీకు ఆకలేనా..?" అని మాత్రమే చూసాడు.
అయితే
ద్వేషం ఎందుకు పేరెత్తింది..?
ఎందుకు గుంపులు గర్జించాయి..?
ఎందుకు రాళ్లు ఎగిరాయి..?
ఎందుకు అగ్ని ఎగసింది..?
గుంపుల అరుపుల్లో
బిడ్డల ఏడుపు మునిగిపోయింది.
అరచేతిలో మిగిలిన చిల్లర కంటే
జీవితం తక్కువైపోయింది.
మతం పేరుతో
మనం మనుషుల్ని కొలవడం
ఎంతటి పాపమో
చరిత్ర చెబుతోంది.
కానీ మనం వినడం మరిచిపోయాం.
ఆ బండి కాలిపోయింది,
కానీ కలలు కూడా కాలిపోయాయి.
పొట్టకూటి కోసం పోరాడిన జీవితం
ద్వేషం చేతిలో ఓడిపోయింది.
రక్తం రంగు ఒక్కటే–
దానికీ మతం ఉండదు.
కన్నీటి రుచి ఒక్కటే–
దానికీ కులం ఉండదు.
మన హృదయాల గుడుల్లో
దేవుళ్లు ఉంటే
వాళ్లు కూడా అడిగేవారు–
"మనిషిని ఎందుకు
చంపావు.?" అని
గుంపు మనసు
చీకటిలో పుడుతుంది.
అది వెలుతురు చూసినప్పుడు
మనిషి తనను తాను గుర్తిస్తాడు.
అన్నం పెట్టే చేతిని
ఆపడం పాపం,
ఆకలి తీర్చే బండిని
కాల్చడం పాపం,
ప్రాణం తీసుకోవడం
ఎప్పటికీ క్షమించరాని పాపం.
మన దేశం నేల
రక్తం తాగడానికి కాదు,
విత్తనాలు నాటడానికి.
మన వీధులు
అరుపుల కోసం కాదు,
అమ్మకాల కోసం.
మతం మనసులో ఉండాలి,
మంటగా కాదు.
దేవుడు గుండెల్లో ఉండాలి,
కత్తిగా కాదు.
పది రూపాయల బన్
చిన్నదైనా
అది జీవితం నిలబెట్టే పునాది.
దాన్ని కాపాడలేకపోతే
మనిషితనం ఎలా కాపాడతాం..?
ఈ మంటల బూడిదలో
మళ్లీ మొలకెత్తాలి
సహనం.
ఈ కన్నీటి ప్రవాహంలో
తేలాలి
సానుభూతి.
ఒకరి బాధ
మనందరిదీ అవ్వాలి.
ఒకరి ఆకలి
మనందరికీ బాధ్యత కావాలి.
గుంపులుగా కాకుండా
మనుషులుగా నిలబడాలి.
మతాలుగా కాకుండా
మనసులుగా కలవాలి.
ఆ చిన్న బండి
మళ్లీ నిలబడే రోజు
మనిషితనం గెలిచిన రోజు అవుతుంది.
పది రూపాయల బన్ కంటే
పెద్దది ప్రేమ అని,
మనమందరం గుర్తించిన రోజు అవుతుంది.
ద్వేషం మంటలు ఆరిపోతాయి.
కానీ ప్రేమ వెలుగు ఆరదు.
మనసుల్లో వెలిగితే
ప్రపంచం మారుతుంది.
మనమందరం
ఒకే ఆకాశం కింద
ఒకే గాలి పీలుస్తూ
ఒకే నేలపై నడుస్తున్నాం
అది గుర్తుపెట్టుకుంటే
మరెప్పుడూ
మతం పేరుతో
మనిషి ప్రాణం బలి కాదూ.
మనిషి విలువ
మతం కంటే పెద్దది.
ప్రాణం పవిత్రం
అది ఏ పేరుతోనైనా
మన హృదయాల్లో
మళ్లీ మానవత్వం మొలకెత్తాలి...
అదే నిజమైన విజయం.....

**మహమ్మద్ సుల్తాన ఉమర్**
**సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు,**
**సామాజిక ప్రజాసేవకురాలు.**

# బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఉదయం మురళీకృష్ణుడు





**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ కృష్ణాలంకారం దర్శనమిచ్చిన స్వామి వారు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు యాదాద్రీశుడు. ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. ఈ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**నీల నాగరాజు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు ... చాకలి వర్గానికి చెందిన కుటుంబం పై రెడ్ల దాడిలో 2 నెలల పసికందు మృతి**



**కామారెడ్డి, ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఆలయ ప్రవేశం వివాదం పేరుతో జరిగిన దాడి సంఘటన మనసును కలిచివేస్తోంది. చాకలి కులానికి చెందిన గణేష్,చంద్రకళ, మౌనికలపై జరిగిన క్రూర దాడి, అలాగే రెండు నెలల పసిబిడ్డ మృతి చెందినట్లు వినిపిస్తున్న వార్తలు అత్యంత హృదయ విదారకంగా ఉన్నాయి. ఈ దాడి ఘటనలో తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మధు రెడ్డి ఉన్నారని తెలుస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తిగత గొడవ కాదు,ఇది మన సమాజంలో ఇంకా బ్రతికే ఉన్న కుల అహంకారానికి నిదర్శనం. చట్టం ముందర ఎవరూ పెద్దవారు కాదు. దోషులు ఎవరైనా సరే, వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే మర్డర్ కేసు నమోదు చేయాలి. నిందితులను తక్షణం అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబానికి భద్రత,పూర్తి నష్టపరిహారం కల్పించాలి. ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి . ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక విచారణ జరిపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్,రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు ఊషూ ఆటల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వేములకొండ అభిషేక్ గౌడ్



**ఖమ్మం, ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ ప్రతినిధి):**కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 20, 21 న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఊషు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ సబ్ జూనియర్ కేటగిరీలో 48 కేజీల విభాగంలో (గోల్డ్ మెడల్) ప్రథమ బహుమతి మరియు 20వేల రూపాయలు నగదు బహుమతి కూడా సాధించడం జరిగింది. అభిషేక్ గౌడ్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఉషూ ఆటలో జాతీయ శిక్షకులు పి పరిపూర్ణాచారి దగ్గర శిక్షణ పొందుతూ ఉన్నాడు. అభిషేక్ గౌడ్ ఖమ్మం రోటరీ నగర్ లో ఖమ్మం పబ్లిక్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు అభిషేక్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిగా పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ ,మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఖమ్మం జిల్లా డివైస్ ఓ అధికారి సునీల్ కుమార్, ఊషు క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, గ్రామ పెద్దలు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**లిఏదులాపురం మున్సిపాలిటీనీ ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**లిఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**






**ఏదులాపురం, ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాస విద్యార్థులకు స్కాలర్షిప్‌లు పంపిణీ




**జగిత్యాల, ఫిబ్రవరి 22(నేటి మన దేశమ్ ప్రతినిధి)::** సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యార్థులకు కెనడాలో నివాసముంటున్న వైద్య దంపతులు రూ. 42,000 స్కాలర్షిప్లను అందజేశారు. కెనడా లో వైద్యవృత్తి లో ఉన్న డా. తాటి పెల్లి అనురాగ్ డా. హారిక దంపతులు ఆవాసం లో విద్యను అభ్యసిస్తున్న 12 మంది మెరిట్ విద్యార్థులకు రూ.3500 చొప్పున మొత్తం రూ.42 వేలను కరీంనగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కట్కం శ్రీనివాస్ ద్వారా ఆవాసం కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం గత 32 సంవత్సరాలుగా విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ ను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కమల్ హీరో... రజినీ విలన్?



సూపర్ స్టార్ రజినీకాంత్, లోక నాయకుడు కమల్ హాసన్‌ల కలయికలో 46 ఏళ్ల తర్వాత సినిమా రాబోతుండడం వాళ్లిద్దరి అభిమానులనే కాక దక్షిణాది సినీ ప్రేక్షకులందరినీ ఎంతో ఉత్సాహానికి, ఉద్వేగానికి గురి చేస్తోంది. కోలమావు కోకిల, డాక్టర్, బీస్ట్, జైలర్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నెల్సన్ దిలీప్ కుమార్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాడు. రజినీ, కమల్ మంచి మిత్రులైనప్పటికీ.. వారి మధ్య దశాబ్దాలుగా వృత్తిపరమైన పోటీ ఉంది. అభిమానుల మధ్య ఫ్యాన్ వార్స్ సంగతీ చెప్పాల్సిన పని లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకునే ఈ ప్రోమోలో ఇద్దరూ నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు వ్యవహరించారు. అసలీ సినిమాలో హీరో ఎవరో చెప్పాలంటూ ఇద్దరు దర్శకుడు నెల్సన్‌ను ఇరుకున పెట్టేలా ప్రశ్నలు కూడా సంధించారు. కానీ ఆ ప్రశ్నకు ప్రోమోలో జవాబు మాత్రం ఇవ్వలేదు. ఐతే ఈ చిత్రంలో రజినీకాంత్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేస్తుండొచ్చు అనే చర్చ జరుగుతోంది. రజినీ, కమల్ ఇద్దరూ నెగెటివ్ రోల్స్ చేయడంలో ఎవరికి వాళ్లే సాటి. కెరీర్ ఆరంభంలో రజినీ విలన్ పాత్రలు చాలానే చేశాడు. 'రోబో' సినిమాలో నెగెటివ్ షేడ్స్‌ను అద్భుతంగా పండించాడు. ఇక కమల్ 'అభయ్' సినిమాలో హీరోగా, విలన్‌గా నటించాడు. 'కల్కి' చిత్రంలోనూ విలన్ పాత్ర చేసిన సంగతి తెలిసిందే. ఐతే కమల్‌ను మించి రజినీనే నెగెటివ్ క్యారెక్టర్‌ను బాగా చేయగలడన్నది స్పష్టం. అందుకే ఆయన పాత్రను కొంచెం నెగెటివ్ షేడ్స్‌తో తీర్చిదిద్ది ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రోమోలో ముందుగా కమల్‌ను చూపించి, పేరు కూడా తనదే ముందు వేయడం కూడా ఈ అనుమానాలను బలపరుస్తోంది. ఐతే బాల నటుడిగా ఐదేళ్ల వయసు నుంచే సినిమాలు చేయడం ద్వారా నటనలో రజినీ కంటే కమలే సీనియర్ కాబట్టి ఆయన పేరు ముందు వేసి ఉండొచ్చు, ఆయన్నే ముందు చూపించి ఉండొచ్చని.. అంతమాత్రాన ఆయనే హీరో అని.. రజినీ విలన్ అని ఒక అభిప్రాయానికి రావడం కూడా కరెక్ట్ కాదనే వాదన కూడా వినిపిస్తోంది. ఐతే ప్రోమో ద్వారా మూవీలో ఒక్కరే హీరోనా.. లేక ఇద్దరూ హీరోలుగానే కనిపించనున్నారా అనే చర్చను లేవనెత్తి ఈ సినిమాకు ఆరంభంలోనే కావాల్సినంత బజ్ తీసుకొచ్చాడు నెల్సన్.




# తెలుగు సినిమాలపై తాప్సీ మళ్లీ...



ముందు సౌత్ సినిమాల్లో నటించి, ఆ తర్వాత బాలీవుడ్‌లో స్థిరపడ్డ హీరోయిన్లు చాలామంది.. ఇక్కడి సినిమాలు, పరిస్థితుల గురించి విమర్శలు చేయడం చాలాసార్లు చూశాం. వాళ్లు నిజంగానే ఇక్కడ ఇబ్బంది పడి ఉండొచ్చు. కానీ ఏదైనా నచ్చనపుడు నో చెప్పే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా.. కెరీర్ అవసరాల దృష్ట్యా అప్పటికి అన్నింటికీ ఓకే చెప్పి తర్వాత విమర్శలు చేయడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. తెలుగులో చాలా వరకు గ్లామర్ పాత్రలే చేసి, బాలీవుడ్‌లోకి వెళ్లాక నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటించి పేరు సంపాదించిన ఇలియానా, తాప్సి లాంటి వాళ్లు.. తమను సౌత్ ఇండస్ట్రీ గ్లామర్ కోణంలోనే చూడడం మీద పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐతే గ్లామర్ రోల్స్ చేయడం ఇష్టం లేనపుడు వాటికి నో చెప్పి ఉండొచ్చనే ప్రశ్నలు తలెత్తుతాయి. వాటికి సమాధానం ఉండదు. ఇప్పుడీ చర్చంతా ఎందుకంటే.. తాప్సి తాజాగా మరోమారు తెలుగు సినిమాలు, సౌత్ ఇండస్ట్రీ మీద నెగెటివ్ కామెంట్స్ చేసింది. తెలుగు చిత్రాల్లో తనకు ఎదురైన చేదు అనుభవం గురించి మాట్లాడింది. ఒక సినిమా చిత్రీకరణ సందర్భంగా తనను ప్యాడిల్ బ్రా ధరించమని ఒత్తిడి తెచ్చినట్లు వెల్లడించింది. దర్శకుడు దీని గురించి అసిస్టెంట్‌కు చెప్పడం, అతను కాస్ట్యూమ్స్ విభాగానికి చెప్పడం, వాళ్లు తనకు చెప్పడం.. ఇలా తనకు విషయం చేరిందని.. ఐతే తాను ప్యాడిల్ బ్రా ధరించాక అందరికీ తేడా స్పష్టంగా తెలిసిపోయిందని.. సెట్లో ఈ వ్యవహారం చాలా ఇబ్బందికరంగా మారిందని తాప్సి వ్యాఖ్యానించింది. ఇక సౌత్ సినిమాల్లో నడుం, బొడ్డు ఫాంటసీ గురించి కూడా తాప్సి కామెంట్లు చేసింది. సౌత్ ఫిలిం మేకర్స్‌కు, ప్రేక్షకులకు దాని మీద అంత మోజు ఎందుకో తనకు తెలియదని వ్యాఖ్యానించింది. కెమెరా ఫోకస్ ఎక్కువగా అక్కడే ఉంటుందని పేర్కొంది. అదే సమయంలో బాలీవుడ్‌కు హీరోయిన్ల క్లీవేజ్ మీద దృష్టి ఎక్కువ అని ఆమె కామెంట్ చేసింది. తాప్సి కీలక పాత్ర పోషించిన 'అస్సీ' సినిమా ఈ శుక్రవారం రిలీజై పాజిటివ్ రివ్యూలు తెచ్చుకుంది.

# ఎన్నిసార్లు చెప్పాలి.. సీనియర్ నటి అసహనం



90వ దశకంలో దక్షిణాది సినీ ప్రేక్షకులను ఒక ఊపు ఊపిన కథానాయిక.. మీనా. ఇటు తెలుగులో, అటు తమిళంలో ఆమె అప్పటి టాప్ స్టార్లందరితోనూ సినిమాలు చేశారు. స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. కెరీర్లో బిజీగా ఉండగానే ఆమె విద్యాసాగర్ అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడ్డారు. వీరికి ఓ అమ్మాయి పుట్టింది. తన పేరు.. నైనిక. తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ 'తెరి'లో ఆ పాప కీలక పాత్ర పోషించింది. ఐతే నాలుగేళ్ల కిందట మీనా కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకుంది. అనారోగ్యంతో ఆమె భర్త చనిపోయారు. ఐతే భర్త చనిపోయిన కొన్ని రోజులకే తాను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు వార్తలు రావడం పట్ల మీనా అప్పట్లో చాలా బాధ పడింది. కానీ ఈ రూమర్లు ఎంతకీ ఆగట్లేదు. భర్త చనిపోయిన నాలుగేళ్ల తర్వాత కూడా మీనా సింగిల్‌గానే కొనసాగుతుండగా.. ఆమె రెండో పెళ్లి గురించి మాత్రం వార్తలు ఆగట్లేదు. ఈ విషయంలో మీనా తాజాగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన రెండో పెళ్లి గురించి పదే పదే ఎందుకు పుకార్లు పుట్టిస్తున్నారంటూ ఆమె ప్రశ్నించారు. తాను లైమ్ లైట్లో ఉన్న మహిళను కావడంతో ఇలా అదే పనిగా వార్తలు పుట్టిస్తూ ఉంటారా అన్నారు. ఈ వార్తలు తనను ఎంతో బాధిస్తున్నాయని, తన పట్ల అన్యాయంగా వ్యవహరిస్తున్నారని మీనా పేర్కొన్నారు. తనకు ఒక కూతురు ఉన్న విషయం మరిచిపోతున్నారని.. తను ఆన్ లైన్లో ఈ వార్తలు చూస్తుందని.. తనతో పాటు తన కుటుంబం మీద మానసికంగా ఈ వార్తలు ప్రతికూల ప్రభావం చూపుతాయని మీనా అన్నారు. తాము ఏదైనా ప్రచారం చేసి పబ్బం గడుపుకోవచ్చని కొందరు అనుకుంటారని.. కానీ ఇలాంటి వారిని కర్మ విడిచిపెట్టదంటూ మీనా తన అసహనాన్ని, ఆవేదనను బయటపెట్టారు. మీనా ఇన్నిసార్లు చెబుతున్నా తన రెండో పెళ్లి గురించి వార్తలు పుట్టిస్తున్న వాళ్లు ఆమె ఆవేదనను అర్థం చేసుకుని ఇకనైనా నెమ్మదిస్తారేమో చూడాలి. మీనా కీలక పాత్ర పోషించిన క్రేజీ సీక్వెల్ దృశ్యం-3 ఏప్రిల్ 2న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.



# బిజినెస్ న్యూస్



## రక్షణ రంగంలో అంతరిక్ష సాంకేతికత వినియోగంపై చర్చ



దిల్లీ: రక్షణ రంగంలో అంతరిక్ష సాంకేతికత వినియోగంపై భారత సైన్యంలోని ఉన్నతాధికార్లు, విధాన రూపకర్తలు, సాంకేతికత భాగస్వాములు, సంస్థల ప్రతినిధులు చర్చించనున్నారు. వచ్చే వారం దిల్లీలో జరగనున్న డిఫ్‌శాట్ నాలుగో ఎడిషన్ సదస్సు ఇందుకు వేదిక కానుంది. జాతీయ భద్రతలో అంతరిక్ష రంగ పాత్రపై ఫిబ్రవరి 24-26 వరకు మానేక్‌షా సెంటర్ వద్ద ఈ సదస్సు జరగనుంది. 'అంతర్జాతీయంగా 50కి పైగా దేశాలు మిలిటరీ లేదా డ్యుయల్ యూజ్ శాటిలైట్‌లను ఉపయోగిస్తున్నాయి. శత్రు దాడులను నిరోధించడం, ఎదుర్కొనే సన్నద్ధత విషయంలో అంతరిక్ష సాంకేతికత కూడా కీలకంగా మారింద'ని శాట్‌కామ్ ఇండస్ట్రీ అసోసియేషన్ (ఎస్ఐఏ) ఇండియా ప్రెసిడెంట్ సుబ్బారావు పావులూరి తెలిపారు. డిఫ్‌శాట్-2026 సదస్సులో సుమారు 20 దేశాల నుంచి 500 మంది పాల్గొననున్నారు. 20 మందికి పైగా వక్తలు, సుమారు 60 సంస్థల ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు. కాగా.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఇటీవల సమర్పించిన బడ్జెట్లో రక్షణ రంగానికి గణనీయంగా రూ.7.85 లక్షల కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సదస్సు జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. దేశ రక్షణ విషయంలో ముందస్తు సన్నద్ధత కోసం భారత్ భారీగా వెచ్చిస్తోందనడానికి ఈ కేటాయింపులే సంకేతమని ఎస్ఐఏ ఇండియా డైరెక్టర్ జనరల్ అనిల్ ప్రకాశ్ తెలిపారు

## ఏఐ కొలువుల్లో మెట్రో నగరాల జోరు



దిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) ఉద్యోగాల్లో మెట్రో నగరాలు దూసుకెళ్తున్నాయి. నౌకరీ.కామ్ పోర్టల్‌పై దాదాపు 70 శాతం ఏఐకు సంబంధించిన ఉద్యోగాలు.. బెంగళూరు, దిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయిల్లోనే ఉంటున్నాయని స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ సీబీఆర్ఈ తాజా నివేదికలో వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి నౌకరీ పోర్టల్‌పై ఉన్న 64,500 క్రియాశీల ఏఐ ఉద్యోగ ప్రకటనలను విశ్లేషించి, ఈ నివేదికను వెలువరించింది. మొత్తం ఏఐ అనుబంధ ఉద్యోగాల్లో బెంగళూరు 25.4 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో దిల్లీ-ఎన్‌సీఆర్ (24.8%), ముంబయి (19.2%) ఉన్నాయి. నౌకరీ పోర్టల్‌లో ఏఐ కింద నమోదైన ఉద్యోగ లిస్టింగ్‌ల డేటాను మాత్రమే తీసుకున్నామని, దేశంలో మొత్తం ఏఐ ఉద్యోగాల మార్కెట్‌ను ఇది ప్రతిబింబించదని సీబీఆర్ఈ స్పష్టం చేసింది. ఏఐ ఉద్యోగాల మార్కెట్‌లో హైదరాబాద్ (12.5%), పుణె (9.6%), చెన్నై (6.4%), కోల్‌కతా (2.1%) వాటాలను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఏఐ విభాగంలో ప్రధానంగా ఇంజినీరింగ్ (సాఫ్ట్‌వేర్, క్వాలిటీ అస్యూరెన్స్), డేటా సైన్స్- అనలిటిక్స్, కస్టమర్ సేవలు, కార్యకలాపాల రంగాల్లో నియామకాలు జోరుగా సాగుతున్నాయి. పెద్ద సంఖ్యలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)లకు కేంద్రంగా ఉండటంతో ఏఐ ఉద్యోగాల్లో బెంగళూరు ఆధిపత్యం చెలాయిస్తోంది. 'ఏఐ అనేది ఇప్పుడు కేవలం ఒక చర్చాంశం కాదు. భారత ఆర్థిక వృద్ధిలో కీలక భాగం. అంతర్జాతీయ సంస్థలు మన దేశాన్ని కేవలం సేవా కేంద్రంగానే కాకుండా, సరికొత్త ఆవిష్కరణల హబ్‌గా చూస్తున్నాయి' అని సీబీఆర్ఈ ఇండియా ఛైర్మన్ అన్షుమన్ మ్యాగజైన్ పేర్కొన్నారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న తాజా ఉత్తీర్ణులు (ఫ్రెషర్స్)కు శుభవార్త. 2026 ప్రథమార్థం (జనవరి-జూన్)లో ఫ్రెషర్లను నియమించుకోవడానికి దాదాపు 73 శాతం కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని 'టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ కెరీర్ ఔట్‌లుక్' నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి-జూన్‌లో నాలుగింట మూడు (73%) కంపెనీలు ఫ్రెషర్ల నియామకాలకు మొగ్గుచూపాయి. అంతక్రితం ఆరు నెలలతో పోలిస్తే ఇది 3 శాతం ఎక్కువ. దేశంలో పలు నగరాలు, పరిశ్రమలకు చెందిన దాదాపు 1051 కంపెనీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను వెలువరించారు. నైపుణ్యాలకే పట్టం: ప్రస్తుతం కంపెనీలు కేవలం అకాడమిక్ సర్టిఫికేట్లను మాత్రమే చూడటం లేదని, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టు అనుభవం ఉన్న అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. కేవలం డిగ్రీ ఉన్న వారి కంటే, పని నేర్చుకుని నిరూపించుకున్న వారికే త్వరగా కొలువులు లభిస్తున్నాయి అని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ సీఈఓ శంతను రూజ్ తెలిపారు. రంగాల వారీగా చూస్తే.. రిటెయిల్ (91%), ఇ-కామర్స్, టెక్నాలజీ అంకుర సంస్థలు (90%), తయారీ (85%), పర్యాటకం, ఆతిథ్యం (77%) గిరాకీ లభిస్తోంది. రిటెయిల్‌లో డార్క్ స్టోర్ అసిస్టెంట్, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు మంచి గిరాకీ ఉంది. ఇ-కామర్స్, టెక్నాలజీ అంకుర సంస్థల్లో డిజిటల్ సేల్స్ అసోసియేట్, జూనియర్ వెబ్ డెవలపర్ స్థానాలకు ఆదరణ దక్కుతోంది. తయారీలో బ్యాటరీ అసెంబ్లీ టెక్నీషియన్, ఇన్వెంటరీ, లాజిస్టిక్స్ కో-ఆర్డినేటర్ స్థానాలకు ఎక్కువ గిరాకీ ఉంది. 84 శాతం ఫ్రెషర్ల నియామకాలతో దేశంలోనే అగ్రస్థానంలో బెంగళూరు నిలిచింది. ఇక్కడ ఐటీ, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, డిజిటల్ మార్కెటింగ్ విభాగాల్లో ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ముంబయి (72%) రెండో స్థానంలో ఉంది. రిటెయిల్, ఎఫ్ఎమ్‌సీజీ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఇక్కడ అత్యధిక ఉద్యోగాలు లభిస్తున్నాయి. అప్రెంటిస్‌షిప్‌లకు ప్రాధాన్యం: డిగ్రీతో పాటు అప్రెంటిస్‌షిప్ చేసే సంస్కృతి పెరుగుతోందని, ముఖ్యంగా బెంగళూరులో 45 శాతం కంపెనీలు 'డిగ్రీ అప్రెంటిస్‌షిప్' అభ్యర్థుల పట్ల ఆసక్తి చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. విద్యుత్, ఇంధన రంగాల్లో గతంతో పోలిస్తే గిరాకీ 50 శాతం మేర పెరగడం విశేషం.

## సబ్బు, షాంపూ ధరలు ప్రియం



రోజువారీ వినియోగించే సబ్బులు, టూత్‌పేస్ట్-బ్రష్‌లు, షాంపూల వంటి ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల ధరలను కంపెనీలు 5% వరకు పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయని సమాచారం. గతేడాది సెప్టెంబరులో వీటిపై జీఎస్‌టీ రేటును 12% నుంచి 5 శాతానికి తగ్గించడంతో, కంపెనీలు ఆమేర ధరలు తగ్గించాయి. ఇప్పటివరకు ఈ ఉత్పత్తుల ధరలు స్థిరంగా ఉంటూ వచ్చాయి. 'జీఎస్‌టీ రేట్ల కోత ప్రభావం ముగింపు దశకి వచ్చినట్లు ఉందని, తయారీదార్లు కొన్ని ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల ధరలను 5% వరకు పెంచే పనిలో ఉన్నారని' ఆంగ్లపత్రికలు తెలిపాయి. కమొడిటీల ధరలు పెరగడం, రూపాయి క్షీణత కారణంగా, కంపెనీల మార్జిన్లపై ప్రభావం పడుతుండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. పెంచిన గరిష్ఠ విక్రయ ధర (ఎంఆర్‌పీ)లు ముద్రించిన ప్యాక్‌ల వస్తువులు తమకు సరఫరా అయినట్లు డిస్ట్రిబ్యూటర్‌లు చెబుతున్నారు. డిటర్జెంట్లు, తలనూనె, చాక్‌లెట్‌లు, నూడిల్స్, అల్పాహారంగా తీసుకునే పలు ఉత్పత్తుల ధరలు పెంచుతున్నట్లు సమాచారం. ప్రస్తుత త్రైమాసికంలో 2% ధరలు పెంచుతామని డాబర్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి మోహిత్ మల్హోత్రా పేర్కొన్నారు కూడా. 2026-27లోనూ ధరల పెంపు కొనసాగొచ్చని ఆయన తెలిపారు. గృహ సంరక్షణ ఉత్పత్తుల ధరల పెంపు త్వరలోనే ఉంటుందని.. ఇప్పటికే పెంచిన ధరలతో ఉత్పత్తులను మార్కెట్లోకి పంపించామని హిందుస్థాన్ యునిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్) ముఖ్య ఆర్థిక అధికారి నిరంజన గుప్తా తెలిపారు. సర్ఫ్ ఎక్సెల్, రిన్, విమ్, డోమెక్స్ లాంటి గృహ సంరక్షణ విభాగ ఉత్పత్తుల ధరలను హెచ్‌యూఎల్ పెంచుతోంది. డిసెంబరు త్రైమాసికంలోనే టీ ధరలను కొంత మేర పెంచినట్లు టాటా కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ తెలిపింది.

# మిరప ఎగుమతికి నాణ్యతే కీలకం

## మంత్రి అచ్చెన్నాయుడు



**గుంటూరు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** అంతర్జాతీయ మార్కెట్‌లో నాణ్యమైన మిర్చికి విపరీతమైన డిమాండ్ ఉందని, రైతులు దీనిపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గుంటూరులో జరిగిన మిర్చి యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులు అవ గాహన పెంచుకోవాలని సూచిం చారు. 2019-24 మధ్య ధ్వంసమైన యార్డును పునఃనిర్మాణం చేయాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందన్నారు. గుంటూరు యార్డు చైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ దేశం లోనే యార్డు ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# బోధనలో మానవ సహానుభూతి అమూల్యం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్) :** యువ మేధస్సులోని శాస్త్రీయ ఊహా శక్తిని, పరిపక్వమైన ఉపాధ్యాయులు వాటిని శ్రద్ధ దృక్పథంతో గుర్తించి, ప్రోత్సాహిస్తే అది ఎన్నో ఉద్యోగ అవకాశాలను సష్టించ గలదని ఇండి యన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యాపకుడు, పోస్టల్ సర్వీస్ బోర్డు మాజీ సభ్యుడు, ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ ఉదరు బాలకృష్ణన్ అన్నారు. ద్వారకా నగర్ పౌర గ్రంధాలయంలో సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్, ద్వారకా గ్రంథా లయం ఆధ్వ ర్యంలో 'యువతను బోధించడం సవాలు, ఆనందం' అనే అంశంపై సదస్సు నిర్వ హిం చారు. ఈ సంద ర్భంగా బాల కృష్ణన్ మాట్లా డుతూ విద్యార్థి లోని ప్రతిభా కిరణాలను కేవలం ఆసక్తి, సహానుభూతితో కూడిన ఉపాధ్యాయుడే గుర్తించగలడని, కృత్రిమ మేధస్సు కాదన్నారు.. కత్రిమ మేధస్సు ప్రభావం పెరుగుతున్న నేటి యుగంలోనూ, మానవ సహానుభూతి దృష్టి బోధనలో అమూల్యమైనదన్నారు. కార్య క్రమంలో ప్రొఫెసర్ ప్రసన్న కుమార్, గ్రంథా లయం కార్యదర్శి డిఎస్. వర్మ, డాక్టర్ వెంకటేశ్వర్లు, కెసి రెడ్డి, డాక్టర్ మధుకుమార్, ప్రొఫెసర్ నిరూప రాణి, దుర్గారాణి, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 160 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ



**మాచర్ల, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** మాచర్ల పురపాలక సంఘ పరిధిలో 'సాసా' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ మార్గదర్శకాల మేరకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నుంచి పార్క్ సెంటర్ వరకు డ్రైవ్ చేపట్టి ఈ-వ్యర్థాలను సేకరించారు. పట్టణ ప్రజలు, వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ప్రతినిధులు తమ వద్ద ఉన్న పనికిరాని 36 ఎల్‌సీడీ టీవీలను ఈ-వేస్ట్ సేకరణ వాహనానికి అంద జేశారు. డ్రైవ్ ద్వారా మొత్తం 160 కిలోల ఈ-వేస్ట్ సేకరించినట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. ప్రతినెలా 10వ తేదీ, 20వ తేదీల్లో ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌లో కూడా ప్రజలు తమ వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అప్పగించవచ్చని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ సహకరించి, ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

# గంజాయి విక్రయించినా, రవాణ చేపట్టినా, వినియోగించినా జైలుకే

**గంజాయి రవాణకు పాల్పడినా, వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు హెచ్చరించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**



**విజయనగరం, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** గంజాయి విక్రయాలు చేపట్టినా, అక్రమ రవాణకు పాల్పడినా, వినియోగించినా తీవ్రమైన నేరంగా పరిగణించి, చట్ట పరిధిలో కఠిన చర్యలు చేపడు తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్ .దామోదర్,ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గంజాయి అక్రమ రవాణకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులను విచారించి, సమాచారం సేకరించడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గంజాయి అక్రమ రవాణకు ప్రధాన సూత్రదారులను గుర్తించి, అరెస్టు చేస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడినా, సేవించినా, విక్రయించినా పోలీసుశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రిం చేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని, ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పాటు, చెక్ పోస్టులను బలో పేతం చేసామని జిల్లా ఎస్పీ తెలి పారు. గంజాయి వినియోగం వలన యువత ప్రక్కదారి పడుతున్నారని, మాదక ద్రవ్యాల మత్తులో నేరస్థులుగా మారు తున్నారన్నారు. వారి భవిష్యత్తును చక్కదిద్దేందుకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను విద్యార్థులకు వివరిస్తూ, వారిని చైతన్య పరుస్తూ, వాటికి దూరం చేసేందుకు తమవంతు ప్రయత్నంగా కళాశాలలు, గ్రామాలను సందర్శించి, విద్యార్థులకు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా తమవంతు బాధ్యతను నిర్వహించాలన్నారు. గంజాయి వ్యాపారుల ప్రలోభాలకు, వారు ఇచ్చే నగదుకు ఆశపడి యువత అక్రమ రవాణ ఉచ్చులోపడి, పోలీసులకు చిక్కి, భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. వ్యాపారుల ప్రలోభాలకు లొంగొద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని యువతకు జిల్లా ఎస్పీగారు పిలుపునిచ్చారు. జిల్లాలో గంజాయి హాట్ స్పాటులను గుర్తించి, ప్రత్యేకంగా హాట్ స్పాట్ ప్రదేశాలలో నిరంతరం నిఘా పెట్టామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రాష్ట్రంలో పెరిగిన ఎండ.. కర్నూలులో 36.3 డిగ్రీలు

**- నేడు, రేపు పిడుగులతో కూడిన వర్షాలు**



**అమరావతి, విశాఖపట్నం ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరిగింది. కర్నూలులో 36.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమో దైంది. కాగా, నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం శుక్రవారం బలహీన పడింది. అయితే దీనిపై ఆవరించిన ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయవ్యంగా పయనించి శ్రీలంక వైపు రానున్నది. దీని ప్రభావంతో శని, ఆదివారాల్లో కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# శ్రీశైలం ఆలయంలో కల్తీ నెయ్యిపై సమగ్ర విచారణ చేయాలి

**ఆలయ చైర్మన్ పోతుగుంట రమేశ్‌నాయుడు**



**రాజంపేట, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేశ్‌నాయుడు డిమాండ్ చేశారు. వైఎస్సార్ కడప జిల్లా రాజంపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023-24 సంవత్సరంలో మే 2023 నుంచి మార్చి 2024 వరకు కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తెలిపారు. అంతకుముందు విజయా డెయిరీ సరఫరా చేస్తున్న నెయ్యిని కాదని.. డెయిరీ సంస్థలే కాకుండా ట్రేడర్స్ కూడా పాల్గొనవచ్చు అని నిబంధనలు మార్చి టెండర్లు నిర్వహించారని వివరించారు. దీంతో ఆనాడు ఎలాంటి అనుభవం లేకపోయినా రాజేశ్ కార్పొరేషన్‌కు టెండర్లు అప్పజెప్పారని, వారి హయాంలోనే ఈ కల్తీ నెయ్యి సరఫరా జరిగిందన్నారు. దీని వెనుక గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్‌లోని ఒక మంత్రి, అప్పటి ఓ శాసనసభ్యుడితో పాటు ఓ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారి హస్తం ఉందన్నారు. వారి సహకారంతో 2,92,845 కేజీల నెయ్యిని ఆనాడు కొని రూ.16 కోట్లు వారికి చెల్లించారన్నారు. అప్పటి ప్రభుత్వంలో కల్తీనెయ్యి వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన ఆ ఉన్నతాధికారి నేటి ప్రభుత్వంలో కూడా ఓ కీలకశాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించి, ఇందుకు బాధ్యులైనవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

# జాతీయ కవితల విజేత కుప్పిలి వెంకట రాజారావు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** విశాఖపట్నం సహృదయ సాహితి సమితి జాతీయస్థాయిలో నిర్వహించిన కవితల పోటీల్లో స్థానిక రచయిత కుప్పిలి వెంకట రాజారావు విజేతగా నిలిచారు. విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ వేదికపై కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బేతవోలు రామబ్రహ్మం చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఎండుటాకు అనే కవిత పంపిన వెంకట రాజారావును అభినందిస్తూ న్యాయనిర్ణేతల బృంద సభ్యులతో పాటు సహృదయ సాహితి అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, కార్యదర్శి చిన సూర్య నారాయణ తదిత రులు శాలువా, జ్ఞాపిక, విజేత ప్రశంసా పత్రం, నగదు పారితో షికాలతో ఘనంగా సన్మానించారు.

# నేడు ఎచ్చెర్లలో మెగా జాబ్ మేళా

**శ్రీకాకుళం (నేటి మనదేశమ్):** నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగపరచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపు ణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం, ఎచ్చెర్ల లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఫిబ్రవరి 23న (సోమవారం) ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, టెక్ మహీంద్రా, వోల్టాస్ లిమిటెడ్, డెక్కన్ ఫైన్ కెమికల్స్, ఎన్.ఎస్. ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్ తో కలుపుకుని సుమారు 13 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటాయి.

# బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- నెల్లూరులో ఇద్దరు అరెస్టు.. మరో ఇద్దరు పరార్
- రూ.34 లక్షలు, ల్యాప్‌టాప్, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- బ్యాంక్ ఖాతాలోని మరో రూ.1.64 కోట్లు సీజ్



**నెల్లూరు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** క్రికెట్ బెట్టింగ్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను నెల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నెల్లూరు ఎస్పీ అజిత వేజెండ్ల ఆ వివరాలను విలేకరులకు వెల్లడించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఓ వ్యాపారిని ఆన్‌లైన్ యాప్‌ల్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఓ ఫోన్ నెంబరును బుచ్చిరెడ్డిపాలెం రామకృష్ణానగర్‌కు చెందిన కె.వేణుగోపాల్ ఇచ్చాడు. దీంతో వ్యాపారి పలు దఫాలుగా ఆ నెంబర్‌కు రూ.53 లక్షల నగదు డిపాజిట్ చేశారు. ఆదాయం రాకపోవడంతో మోసపోయానని తెలుసుకున్న వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సాంబ శివరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందం గురువారం రాత్రి బుచ్చిరెడ్డిపాలెంలో వేణుగోపాల్‌కు చెందిన ఓ గదిలో తనిఖీ చేసింది. వేణు గోపాల్‌తో పాటు అక్కడే ఉన్న బి.వెంకట రమణను అదుపులోకి తీసుకుని విచారించగా క్రికెట్ బెట్టింగ్ విషయం వెలుగులోకి వచ్చిం ది. వేణు గోపాల్ అదే ప్రాంతానికి చెందిన మరో ఇద్దరితో కలిసి ఆర్ 777 లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో రాధే ఎక్స్చేంజ్ యాప్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వ హి స్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వేణుగోపాల్, వెంకట రమణలను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.34,65,800 నగదు, ల్యాప్‌టాప్, టీవీ, 13 మొబైల్ ఫోన్లు, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల బ్యాంకు ఖాతాలోని రూ.1,64,74,600ను సీజ్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు.

# ఉగాదికి అన్ని దేవాలయాల్లో అక్షరాభ్యాసం

**హెచ్‌డీపీటీ చైర్మన్ దాసరి శ్రీనివాసులు**



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్) :** హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్‌డీపీటీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉగాదికి అన్ని దేవాలయాల్లో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ట్రస్టుచైర్మన్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్లు, దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారులు, అర్చకుల సమాఖ్యతో సమావేశం నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ గోదావరి, కృష్ణా పుష్కరాలను పురస్క రించుకొని ఇప్పటి నుంచే ఆయా నదుల వెంట దేవతా వృక్షాలు నాటించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరిం చారు. మార్చి 7న కంచి పీఠాధిపతి, సీఎం చంద్ర బాబు సమక్షంలో ప్రకాశం బ్యారేజీ నుంచి హంసల దీవి వరకు మొక్కలు నాటే కార్య క్రమం ప్రారంభిస్తామన్నారు. దుర్గగుడి ఈవో శీనానాయక్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగపూడి గోపాలకృష్ణ తదితరులు ప్రసం గించారు.

# 27 నుంచి ఇస్రో 'యువికా' రిజిస్ట్రేషన్లు



**సూళ్లూరుపేట, ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్) :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువ విజ్ఞాన కార్యక్రమం 'యువికా-2026' రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానుంది. మార్చి 31 వరకు అవకాశం ఉంటుందని, 8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని ఇస్రో ఓ ప్రకటనలో వెల్లడించింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి కలిగించేందుకు ఇస్రో ఏటా 'యువికా' కార్య క్రమం నిర్వ హిస్తోంది. ఇందులో భాగంగా స్పేస్ టెక్నాలజీ, సైన్స్ అప్లికేషన్‌లపై ప్రాథమిక జ్ఞానాన్ని అందించనున్నారు. మేలో రెండు వారాల పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్, హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో పాటు డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, తిరువనంత పురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్, అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్రన్ స్పేస్ అప్లికేషన్ సెంటర్లలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# విమానాశ్రయానికి ప్రతిపాదిత భూములపై సమీక్ష



**మాచర్ల, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :** మండల పరిధిలో విమానాశ్రయ నిర్మా ణానికి ప్రతతిపాదించిన భూముల అంశంపై తహశీల్దారు కార్యాలయంలో సమీక్షిం చారు. ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన బృంద సభ్యులు అనిందితా రారు (సోషల్ టీమ్), ఆయుషి రారు (జీటీ టీమ్ ఉ అసిస్టెంట్ మేనేజర్), ప్రోజిత్ ముఖర్జీ (జీటీ టీమ్ ఉ కన్సల్టెంట్), పరమిత రారు (సోషల్ టీమ్), సుమర్ సర్కార్ (సామాజిక నిపుణుడు) తదితరులతో తహశీల్దార్ కిరణ్‌కుమార్, వీఆర్వోలు సమావేశమయ్యారు. మాచర్ల మండలం లోని పశువేముల, చింతల తండా, నాగులవరం, విజయ పురి సౌత్ తదితర గ్రామాల్లో విమా నాశ్రయానికి ప్రతి పాదించిన సుమారు 800 యకరముల భూమి గురించి చర్చించారు. ప్రతి పాదిత భూముల వర్గీకరణ, ప్రైవేటు భూములు, అసైన్‌మెంట్ భూములు, రహదారులు, ఎన్ఎస్‌పీ కాలువలకు సంబంధించిన భూముల రేట్లు తదితర అంశా లపై సమగ్రంగా చర్చిం చారు. సంబంధిత రెవెన్యూ రికార్డులు, ఎఫ్.ఎం.బీలు పరిశీలించి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు. సమా వేశంలో మండల సర్వేయర్ సిహెచ్.శ్రీనివాస రావు, పశువేముల విఆర్ఓ కేతావత్ చిరంజీవి నాయక్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# మూగబోయిన బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్

## పట్టించుకోని సంబంధిత అధికారులు



అనంతగిరి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) :గ్రామాల్లో సమాచార వ్యవస్థను మెరుగు పరిచేందుకు బీఎస్ ఎన్ఎల్ సెల్ టవర్లను ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అయితే, ఇవి సరిగా పని చేయక వినియోగదారులు తరచూ ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. సెల్-సిగ్నల్స్ సమస్య తలెత్తుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొండిబ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ గత వారం రోజులుగా మూగపోయింది. సెల్ఫోన్ సంకేతాలు లేక వినియోగదారులు చాలా ఇక్కట్లు పడుతున్నారు.వీటిని తిరిగి సంబంధిత అధికారులు పునరుద్ధరించిన రోజుల వ్యవధిలోనే అవి మామూలపు తున్నాయి. కొండిబ గ్రామంలో ఏర్పాటు చేసిన బి ఎస్ ఎన్ ఎల్ టవర్లు సాంకేతికపరమైన సమస్యతో సిగ్నల్స్ రాక వినియోగదారులు. తీవ్ర ఇబ్బందులు ర్కొంటున్నారు. ప్రతి నెలా రీచార్జ్ డేటా వేసుకుంటున్నా!!!!సిగ్నల్ పనిచేయక డబ్బు వృధా అవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. వారం రోజులు నుంచి సెల్ టవర్ పనిచేయకున్నా సిబ్బంది ఎటు వంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి అంబు లెన్సుకు ఫోన్ చేయాలన్నా, దూరప్రాంతాల్లో ఉన్న తమ బంధువులతో మాట్లాడాలన్నా వీలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికా రులు ఇకనైనా స్పందించి బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

# నాన్ షెడ్యూల్ ప్రాంతంలో భూ ఆక్రమణలు

## - పట్టించుకునే నాథుడే కరువాయే..

## - అధికారులు అండదండలతో యధేచ్చగా ప్రభుత్వ భూములు కబ్జాలు

- ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న పట్టించు కోని అధికారులు, అటవీశాఖ భూమిని కబ్జా చేస్తున్న దలారీలు
- గుమ్మకోట, గరుగుబిల్లి పంచాయతీల్లో ఆగని భూ అక్రమణలు
- గుమ్మకోట తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్



అనంతగిరి (అల్లూరి జిల్లా), ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) : మండలంలో గుమ్మకోట పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మజ్జి భీమారాజు మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ప్రాంతం గుమ్మ కోట, గరుగుబిల్లి పంచాయతీలలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయి గుమ్మకోట పంచాయతీలో గొట్టేల పాడు రెవిన్యూలో పూర్వం ఇల్లులు కట్టుకొని ఉండే గ్రామకంతం ఈరోజు కబ్జాకు గురైనట్టు స్థానిక గ్రామ ప్రజలు తెలిపారు.గ్రామ కంతంలో భూ యజమాని ఎల్.ఎస్.నాయుడు రేకులు షెడ్ వేయడం జరిగింది.రెవిన్యూ అధికారులు అక్రమణ జరిగిన గ్రామ కంతం భూమి ని ప్రజలకు అప్పగించాలి.గరుగుబిల్లి పంచాయతీ సింగవరం రెవిన్యూ సింగవరం గ్రామంలో 22 సర్వే నెంబర్ లో గతంలో ఆర్మీ రిటైర్ ఉద్యోగస్తులకు పట్టాలిచ్చారని తెలిసిన మాట వాస్తవమే కానీ గిరిజన సంఘం నాయకులు గంగరాజు అప్పట్లో పట్టాలు చేయించారు.అప్పటి ఆర్డీవో క్యాన్సిల్ చేయడం జరి గింది. కానీ ప్రస్తుతం 22 సర్వే నెంబర్ గల భూములను అదే వ్యక్తులు భూములు లెవెలింగ్ చేయిస్తున్నారు. అప్పటి ఆర్డీవో పట్టాలు క్యాన్సిల్ చేసారు. సాగు చేసుకుంటున్న రైతులు పట్టాలడిగితే ఇది అటవీ శాఖ అధికారులు వచ్చి ఈభూమి మాది అని పెట్టాలి చావకుండా అడ్డు పడేవారు ఇప్పుడు అటవీ శాఖ భూమిని ఎలా పట్టా లిచ్చారు రైతులకు పట్టా లివ్వకుండా భూస్వాములకు పట్టాలు ఇచ్చి సొమ్ము చేసుకునే విధంగా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. వెంటనే అధి కారులు స్పందించి భూ కబ్జాలు జరిగిన ప్రతి చోట హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వ ఆధీనంలోకి భూములు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు నష్టం జరిగేతే తెలుగుదేశం పార్టీ ఊరుకునేదే లేదు.మండల రెవిన్యూ అధికారులు స్పందించలేని ఎడల జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు తెలియచేయడం జరుగుతుంది.తెలుగుదేశం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా కొంతమంది అధికారులు చర్యలు ఉంటున్నాయని, దీనిపై తహసీల్దార్, వారు, అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో గుమ్మకోట తెలుగుదేశం పార్టీ నాయకులు,కొండమ్మ,బిడ్డ మహేష్,కె.స్వామి, చిన్నారావు, సోములు,పంచాలి రాము,బి సన్యాసి దేముడు, కె.సన్యాసి పాల్గొన్నారు,

# నాణ్యమైన సేవలు అందించకుంటే చర్యలు తప్పవు

## వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

## ఆకస్మిక తనిఖీల్లో జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరిక



కొమరాడ, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) : వినియోగదారులకు సరైన తూకాలు మరియు నాణ్యమైన సేవలు అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. కొమరాడ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గ్యాస్ ఏజెన్సీలు మరియు పెట్రోల్ బంకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా సహించేది లేదన్నారు . నిరంతరం నిఘా ఉంచాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మొదటగా కొమరాడలోని లోకేష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని జె.సి సందర్శించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సిలిండర్ల నిల్వలను తనిఖీ చేశారు. వినియోగదారులకు పంపిణీ చేసే ప్రతి సిలిండర్‌ను తప్పనిసరిగా తూకం వేసి డెలివరీ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేసినా, తూకంలో తేడాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాజలక్ష్మి ఫిలింగ్ స్టేషన్‌తో పాటు మరికొన్ని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జె.సి స్వయంగా పెట్రోల్, డీజిల్ నాణ్యతను మరియు తూకాలను పరీక్షించారు. ఇంధనంలో కల్తీ జరగకుండా ఎప్పటికప్పుడు డెన్సిటీ పరీక్షలు నిర్వహించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. బంకుల్లో వినియోగదారులకు అవసరమైన తాగునీరు, గాలి మరియు మరుగుదొడ్ల సౌకర్యం ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ, తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

ఒంటిమిట్ట (నేటి మనదేశమ్) : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో మార్చి 27 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని తితిదే జేఈవో వి.వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు అన్నప్రదాలకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

## డిపిఆర్వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్



హైదరాబాద్ : జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ పక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దర ఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవూడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల పక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ పక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.

# మార్చిలో సంతకాలు, ఏప్రిల్‌లో అమల్లోకి

## - అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్-అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై మార్చిలో సంతకాలు జరిగే అవకాశం వుందని, ఏప్రిల్‌లో అమల్లోకి వస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అలాగే బ్రిటన్, ఒమన్‌లతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా ఏప్రిల్‌లోనే అమలయ్యే అవకాశం వుంది. కాగా న్యూజీలాండ్‌తో కుదుర్చుకునే ఒప్పందం సెప్టెంబరు నుండి అమల్లోకి రావచ్చని గోయల్ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేయాలని యురోపియన్ యూనియన్ కూడా కోరుకుంటోందని చెప్పారు. వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ప్రస్తావనాంశాలను భారత్, కెనడాలు ఖరారు చేస్తున్నాయని తెలిపారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తొలి దశను ఖరారు చేయడానికి వచ్చే వారం వాషింగ్టన్‌లో ఇరు దేశాల ముఖ్య ప్రతినిధులు భేటీ అవుతారు. మూడు రోజులు పాటు ఈ సమావేశాలు జరుగుతాయి. ఒప్పందంపై సంతకాలు చేసేందుకు అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమ్సన్ గ్రీర్ మార్చిలో భారత్‌కు వచ్చే అవకాశం వుందని గోయల్ తెలిపారు. టారిఫ్‌లను 18శాతానికి తగ్గిస్తున్నట్లు ఉత్తర్వులు ఈ నెల్లో జారీ అవుతాయని భావిస్తున్నట్లు గోయల్ చెప్పారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంతో భారత ఎగుమతిదారులకు అపార వాణిజ్య అవకాశాలు వస్తాయని గోయల్ చెప్పారు. రూ.25,060కోట్ల విలువైన ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఇపిఎం)కు చెందిన ఏడు విడిభాగాలను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. వ్యవసాయంతో సహా కీలకమైన సున్నిత రంగాలకు ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. వాస్తవానికి చాలా దూరమైన ప్రపంచంలో రాహుల్ జీవిస్తున్నారంటూ గోయల్ విమర్శించారు. ఇక్కడున్న వారందరూ ఎగుమతిదారులే, 50శాతం టారిఫ్‌లతో మీరు సంతోషంగా వుంటారా? అని ఎదురు ప్రశ్నించారు. మన వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయా? ఉద్యోగాలు సురక్షితంగా వుంటాయా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు.

# ప్యాక్స్ సిలికా కూటమిలో భారత్



దిల్లీ: అమెరికా నేతృత్వంలో ఏర్పడిన వ్యూహాత్మక కూటమి 'ప్యాక్స్ సిలికా'లో భాగస్వామిగా భారత్ శుక్రవారం చేరింది. దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సంబంధిత ఒప్పందంపై సంతకాలు చేసింది. కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, అమెరికా ఆర్థిక వ్యవహారాల ఉప మంత్రి జాకబ్ హెల్‌బర్గ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్యాక్స్ సిలికా కూటమిలోకి భారత్‌కు స్వాగతం పలుకుతూ.. కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ విషయాల్లో ఒక దేశ గుత్తాధిపత్యాన్ని అంతం చేయడానికి ఈ కూటమి ఏర్పడినట్టు హెల్‌బర్గ్ పేర్కొన్నారు. ఒకే దేశంపై ఆధారపడాల్సిన పరిస్థితి కారణంగా కీలక ఖనిజాల సరఫరా విషయంలో బెదిరింపులకు, బ్లాక్‌మెయిల్‌కు గురికావాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం రేర్‌ఎర్త్ ఖనిజాల సరఫరాను నియంత్రిస్తున్న చైనాను దృష్టిలో ఉంచుకునే ఈ మాటలన్నారన్నది సుస్పష్టం. భారత్ చేరడం ఈ కూటమికి బలాన్ని ఇచ్చిందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. "మేము కేవలం ఏఐపై సదస్సు నిర్వహించడం లేదు. భవిష్యత్తును నిర్మిస్తున్నాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. సెమీకండక్టర్ల రంగంలో భారత్ సామర్థ్యం పెరిగిందని చెప్పారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి తుదిమెరుగులు దిద్దే సమయంలో భారత్ ఈ కూటమిలో చేరడం గమనార్హం. "ప్రతిభావంతులైన భారతీయ ఇంజినీర్లు అత్యాధునిక టూ నానోమీటర్ చిప్‌ను రూపొందిస్తున్నారు. సెమీకండక్టర్ల రంగంలో నైపుణ్యం కలిగిన పది లక్షల మందికి ఉద్యోగావకాశాలున్నాయి. భారత్‌కు ఇదో గొప్ప అవకాశం" అని వైష్ణవ్ అన్నారు.

# 20 చెరువుల అనుసంధానానికి ప్రణాళికలు



తిరుపతి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్) : ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుపతిని సరస్సుల నగరంగా తీర్చి దిద్దడానికి అవసరమైన ప్రణా ళికలు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా తిరుపతిలోని తుడా కార్యాలయంలో చైర్మన్ దివాకర రెడ్డి, వీసీ గోవిందరావు, సెక్రటరీ శ్రీకాంత్‌బాబు, సీపీవో దేవికుమారి, అధికారులు కలిసి కేఎఫడబ్ల్యూ, ఐసీఎల్ఐ, సౌత్‌ఏషియా వంటి అంతర్జాతీయ సంస్థలతో కీలక సమావేశం నిర్వహించారు. కేఎఫడబ్ల్యూ సీనియర్ సెక్టార్ స్పెషలిస్టు కిరణ్‌కుమార్ అవధానుల్లా మాట్లాడుతూ.. భారత, జర్మనీ దేశాల అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా స్థిరమైన పట్టణాభివృద్ధి అంశం కింద తిరుపతిలో 20 చెరువుల అనుసంధానానికి జర్మన్ డెవల్‌పమెంటు బ్యాంకు పరిధిలోని తమ సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. తొలి దశలో వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడం జరుగుతుందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ హైడ్రాలికల్ సర్వే వివిధ నిపుణుల సహకారంతో ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడం జరుగుతుందని ఐసీఎల్ఈఐ సంస్థ డైరెక్టర్ జనరల్ మునికుమార్ చెప్పారు. రిటైర్డు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ పి.సుబ్బారావు మాట్లాడుతూ.. వాన నీటి సంరక్షణకు చర్యల కోసం ఐఐటీ నిపుణుల సహకారం తీసుకుని ఆధునిక పద్ధతులను పాటించాలన్నారు. స్వర్ణముఖి నదీ తీరాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఐఐటీ ప్రొఫెసర్లు కృష్ణప్రభువు, రోషన్లు చెరువుల అను సంధానంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈఈ గిరిప్రసాద్, శివారెడ్డి ప్రస్తుతం తమ శాఖల ద్వారా నీటి సంరక్షణ చర్యలు, మురుగునీటి పారుదల వ్యవస్థలను వివరించారు. ఈ టీమ్ రానున్న మూడ్రోజులపాటు అన్ని చెరువులను స్వయంగా సందర్శించి, ప్రాథమిక సర్వే నిర్వహిస్తారని తుడా ఎస్ఈ రవీంద్ర తెలిపారు.

# ఘనంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి.

భోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు



**హుస్నాబాద్ ఫిబ్రవరి 22 నేటి మనదేశమ్ :** శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా అక్కన్నపేట మండలంలోని చాపగాని తండాలో గిరిజన అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్య వీరన్న నాయక్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీఠాధిపతి మహారాజ్ తో కలిసి వీరన్న నాయక్ విచ్చేసి భోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరన్న నాయక్ మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప మహనీయుడన్నారు. గిరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఆ కాలంలోనే బ్రిటిష్ వ్యతిరేకంగా గిరిజనుల కోసం పోరాడారు. సేవాలాల్ మహారాజ్ అనంతపురం జిల్లాలోని సేవగడ్ తండాలో జన్మించారు. సేవాలాల్ మహారాజ్ తల్లిదండ్రులు భీమా నాయక్, ధర్మని బాయ్, సేవాలాల్ మహారాజ్ దేశవ్యాప్తంగా తిరిగారు. సేవాలాల్ ఆశీస్సులు గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలకు సుభిక్షంగా ఉండాలి అని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దారావత్ తిరుపతి నాయక్, శ్రీనివాస్ నాయక్, తరుణ్ నాయక్, వెంకన్న నాయక్, అంగన్వాడి టీచర్లు మరియు తండా ప్రజలు పాల్గొన్నారు...

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి.

తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్.



**జగిత్యాల ఫిబ్రవరి 22(నేటి మన దేశమ్ ప్రతినిధి):**పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికగా పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. టి. పి. సి. ఏ. జగిత్యాల జిల్లా శాఖ జిల్లా స్థాయి సమావేశం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించగా పెన్షనర్ల సర్వీస్ రూల్స్ పుస్తకాలను సభ్యులకు హరి అశోక్ కుమార్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా రిటైర్ అయిన వారికి నేటికీ ప్రయోజనాలు అందక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీర్ఘ కాలంగా అమలుకు నోచుకోని డి. ఎ. లు, పీ ఆర్సీ, తదితర డిమాండ్లను తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సచివాలయం లో కలిసి విన్నవించమన్నారు. వృద్ధాప్యం లో ఉన్న పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఈ సమావేశం లో టి. పి. సి. ఏ. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు గౌరి శెట్టి విశ్వనాతం, వెలముల ప్రకాష్ రావు, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,మెట్ పల్లి అధ్యక్షులు మురళి, మల్యాల అధ్యక్షులు ఎం. డి. యాకూబ్, రాయికల్ అధ్యక్షులు వేణు గోపాల్ రావు, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాదర్, తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పై ప్రాజెక్ట్ అమృత్ కార్యక్రమం

*మద్దుల చెరువు ఆవరణలో సంత్ నిరంకారి భక్తులు పారిశుద్ధ పనులు*




**కోరుట్ల,ఫిబ్రవరి 22(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:శ్రీ సద్గురు బాబా హారదేవ్ సింగ్ జి మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సంత్ నిరంకారి భక్తులు పట్టణంలోని మద్దుల చెరువు ఆవరణలో పారిశుద్ధ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చెత్త చదారం తీసివేసి చీపుర్లతో రోడ్లన్నీ శుభ్రపరిచారు.హారదేవ్ సింగ్ జి జీవిత కాలంలో ఇచ్చిన స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని చేశామన్నారు. స్వచ్ఛ జల.. స్వచ్ఛ మనసు అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో జలాశయాన్ని శుభ్రం చేయటమే తమ లక్ష్యమన్నారు. కోరుట్ల శ్రీ సంత్ నిరంకారి మిషన్ బ్రాంచ్ 1257 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో నిరంకారి సేవదల్ సభ్యులు,ముఖిజీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః.. ఈ శ్లోకం ఎప్పుడు..? ఎలా పుట్టిందో తెలుసా..?




“గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః”. ఈ శ్లోకం ప్రతి భారతీయుడికి పరిచితమే అని చెప్పాలి. కానీ, ఈ శ్లోకం వెనుక ఉన్న భావం, మహిమ, కథ చాలా మందికి తెలియదు. పూర్వం కౌత్సుడు అనే పేద బాలుడిని విద్యాధరుడు అనే మహా గురువు తన ఆశ్రమానికి తీసుకెళ్లి ప్రేమతో అన్ని విద్యలు బోధించాడు. కౌత్సుడు గురువుపట్ల అపారమైన భక్తి, వినయం కలిగిన శిష్యుడు. ఆయన ద్వారానే ఈ శ్లోకం ఆవిర్భవించింది. దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం.మనం పాఠశాల విద్యస్థాయి నుంచి గురువులను గౌరవిస్తూ వారిని దేవుళ్లతో సమానంగా పోలుస్తూ ఒక శ్లోకం చదివాం. అదే, “గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః”. ఈ శ్లోకం ప్రతి భారతీయుడికి సుపరిచితమే అని చెప్పాలి. కానీ, ఈ శ్లోకం వెనుక ఉన్న భావం, మహిమ, కథ చాలా మందికి తెలియదు. పూర్వం కౌత్సుడు అనే పేద బాలుడిని విద్యాధరుడు అనే మహా గురువు తన ఆశ్రమానికి తీసుకెళ్లి ప్రేమతో అన్ని విద్యలు బోధించాడు. కౌత్సుడు గురువుపట్ల అపారమైన భక్తి, వినయం కలిగిన శిష్యుడు.

**గురువును వదిలని శిష్యుడు** ఒకసారి గురువు కొన్ని రోజులపాటు ఆశ్రమం విడిచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఆ సమయంలో కౌత్సుడు ఆశ్రమాన్ని ఎంతో శ్రద్ధగా నిర్వహించాడు. కొద్ది కాలానికి అతని విద్యాభ్యాసం పూర్తయింది. అతన్ని తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు వచ్చారు. అయితే కౌత్సుడు, “నేను గురువుగారిని వదిలి వెళ్లను” అని స్పష్టంగా చెప్పి వారిని వెనక్కి పంపించాడు.దానికి కారణం అడిగిన గురువుకు కౌత్సుడు వినమ్రంగా ఇలా చెప్పాడు.. గురువుగారూ, మీరు బయట ఉన్నప్పుడు మీ జాతకాన్ని చూశాను. సమీప భవిష్యత్తులో మీకు తీవ్రమైన వ్యాధి సంభవించబోతోంది. ఆ సమయంలో మీ సేవ చేయడం నా కర్తవ్యం. అందుకే మీను వదిలి వెళ్లలేను.కొన్ని రోజులకు గురువుగారికి క్షయ వ్యాధి వచ్చింది. ఆ కాలంలో దానికి చికిత్స లేకపోవడంతో, పుణ్యక్షేత్రమైన కాశీకి వెళ్లి దానధర్మాలు చేయాలని నిర్ణయించుకున్నారు. గురుశిష్యులు కలిసి కాశీకి చేరుకున్నారు. గురువుగారి వ్యాధి కారణంగా అక్కడి ప్రజలు వారిని దూరంగా ఉంచినా.. కౌత్సుడు మాత్రం నిరంతరం గురుసేవలో నిమగ్నుడై ఉన్నాడు.

**గురుభక్తికి మెచ్చి.. దిగివచ్చిన త్రిమూర్తులు**అతని గురుభక్తిని పరీక్షించేందుకు త్రిమూర్తులు మారువేషాల్లో వచ్చారు. మొదట బ్రహ్మ వచ్చి, “ఇలాంటి వ్యాధిగ్రస్తుడిని వదిలి నీ భవిష్యత్తు గురించి ఆలోచించు” అని చెప్పాడు. కౌత్సుడు వినలేదు. తర్వాత విష్ణువు వచ్చి ఇదే సలహా ఇచ్చినా అతను కదలలేదు. చివరికి పరమేశ్వరుడు వచ్చి కూడా అదే చెప్పగా, కౌత్సుడు దృఢంగా ఇలా అన్నాడు: ‘నా గురువు నాకు దేవుడికంటే గొప్పవారు. వారిని వదిలి నేను ఎక్కడికీ వెళ్లను’ అని.అతని అచంచలమైన గురుభక్తికి మెచ్చిన త్రిమూర్తులు తమ అసలు రూపంలో ప్రత్యక్షమయ్యారు. “నీకు మోక్షం ప్రసాదిస్తాం” అని వరం ఇవ్వబోతే.. కౌత్సుడు వినయంతో ఇలా అన్నాడు: “మీ గురించి నాకు బోధించి, ఈ రోజు మీ దర్శనం కలిగేలా చేసినవారు నా గురువుగారే. నా గురువే నాకు బ్రహ్మ, నా గురువే నాకు విష్ణువు, నా గురువే నాకు మహేశ్వరుడు. సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపమే నా గురువు.” అని ఈ మహా శ్లోకాన్ని ఉచ్చరించాడు.గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమఃఅతను తన గురువుగారికి మోక్షం ప్రసాదించమని ప్రార్థించాడు. త్రిమూర్తులు గురుభక్తికి మెచ్చి గురువుగారికి మోక్షం అనుగ్రహించారు. ఆనందభరితుడైన కౌత్సుడు తరువాత తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు.

**ఈ కథ మనకు చెప్పేది ఏమిటి?**గురు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానప్రకాశం అందించే దైవస్వరూపం. అందుకే గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల సరసన నిలబెట్టారు. ఇలాంటి శ్లోకాల అర్థం, వాటి వెనుక ఉన్న విలువలు మనం తెలుసుకుని, మన తరువాత తరాలకు కూడా తెలియజేయడం మన బాధ్యత.

# అప్పుల బాధతో తిప్పలు పడుతున్నారా.. మనీ ప్లాంట్ దగ్గర ఈ చిన్న మార్పులు చేస్తే డబ్బే డబ్బు..



మనీ ప్లాంట్ అనేది కేవలం ఇంటి అందాన్ని పెంచే అలంకరణ మొక్క మాత్రమే కాదు.. వాస్తు శాస్త్రం ప్రకారం ఇది అపారమైన సంపదకు, సానుకూల శక్తికి మూలం. అయితే చాలా మంది ఇళ్లలో మనీ ప్లాంట్ ఉన్నా.. ఆశించిన ఆర్థిక ఫలితాలు రావు. దానికి కారణం సరైన వాస్తు నియమాలు పాటించకపోవడమే.. అందుకే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..అప్పుల బాధతో తిప్పలు పడుతున్నారా.. మనీ ప్లాంట్ దగ్గర ఈ చిన్న మార్పులు చేస్తే డబ్బే డబ్బు..మన ఇళ్లలో సాధారణంగా కనిపించే మొక్కల్లో మనీ ప్లాంట్ ఒకటి. ఇది కేవలం ఇంటి అందాన్ని పెంచే మొక్క మాత్రమే కాదు.. వాస్తు శాస్త్రం ప్రకారం సంపద, శ్రేయస్సు, సానుకూల శక్తిని ఆకర్షించే ఒక గొప్ప సాధనం. మనీ ప్లాంట్ ఆరోగ్యంగా, పచ్చగా ఉంటే ఆ ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఉండవని పండితులు చెబుతుంటారు. అయితే మనీ ప్లాంట్ నుంచి పూర్తి ఫలితాలు పొందాలంటే కొన్ని ప్రత్యేకమైన వాస్తు చిట్కాలు పాటించాలని మీకు తెలుసా? అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో పెరుగుదల.. ఆర్థిక స్థిరత్వం**మనీ ప్లాంట్ పెరిగే మట్టిలో కొద్దిగా పాలు కలపడం చాలా శుభప్రదంగా పరిగణిస్తారు. పాలు స్వచ్ఛతకు, శ్రేయస్సుకు చిహ్నం. ఇలా చేయడం వల్ల మొక్క వేగంగా పెరగడమే కాకుండా ఇంట్లో లక్ష్మీదేవి కటాక్షం నిలుస్తుందని, అప్పుల బాధల నుండి విముక్తి లభిస్తుందని నమ్మకం.

**పంచదారతో తీపి లాభాలు** మొక్క మొదట్లో కొంచెం చక్కెర కలపడం వల్ల ఆర్థిక నష్టాలు తొలగిపోతాయి. వాస్తు ప్రకారం చక్కెర ఇంట్లో సంతోషాన్ని, సంపద పెరుగుదలను సూచిస్తుంది. అంతేకాకుండా ఇది జాతకంలోని రాహు దోష ప్రభావాలను తగ్గించి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**దిశ చాలా ముఖ్యం**మనీ ప్లాంట్‌ను ఎక్కడ పడితే అక్కడ పెట్టకూడదు. వాస్తు శాస్త్రం ప్రకారం.. ఈ మొక్కను ఇంటికి ఉత్తరం లేదా తూర్పు దిశలో ఉంచడం అత్యంత శుభప్రదం. ఈ దిశలు కుబేరుడికి, సూర్యుడికి సంబంధించినవి కావడంతో సంపద ప్రవాహం పెరుగుతుంది.

**మరికొన్ని శక్తివంతమైన చిట్కాలు..**మొక్క చుట్టూ ఒక చిన్న దండ కట్టడం వల్ల దాని శక్తి పెరుగుతుందని, తద్వారా ఇంట్లో నిరంతరం ధన ప్రవాహం ఉంటుందని చెబుతారు.మొక్క దగ్గర చిన్న తెల్లని పూసలు లేదా స్ఫటికాలను ఉంచడం వల్ల సానుకూల శక్తి ప్రవాహం మెరుగుపడుతుంది.మనీ ప్లాంట్ తీగలు ఎప్పుడూ పైకి వెళ్లేలా చూడాలి. అవి నేలను తాకితే ఆర్థిక పతనాన్ని సూచిస్తాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పర్యావరణ న్యాయంలో మీడియా పాత్ర రౌండ్ టేబుల్ సమావేశం

మన బిక్నూర్ ప్రాంత పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్న ఫార్మా కంపెనీల తీరుపై స్పష్టంగా వివరించడం జరిగింది
దీనికి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రజల తరఫున పోరాడడం శుభసూచికమని చెప్పడం కూడా జరిగింది



**కామారెడ్డ్/హైదర్‌బాద్ ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన “పర్యావరణ న్యాయంలో మీడియా పాత్ర” రౌండ్ టేబుల్ సమావేశం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో మేధావులు, మీడియా మిత్రులు, ఫార్మా ఎక్స్‌పర్ట్స్, సీనియర్ సైంటిస్టులు, పర్యావరణ కార్యకర్తలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. భిక్కనూరు ప్రాంతం నుండి మహిపాల్, మోహన్ పాల్గొనడం జరిగింది. కొత్తగా ఏర్పడ పోయే కంపెనీ యొక్క ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున సంఘటితమైరు అనేది ఈ ప్రెస్ క్లబ్ లో వివరించడం జరిగింది. దానితో పాటు మిగతా మీడియా వాళ్ళు కూడా అనేక రకాలుగా సపోర్ట్ చేశారని చెప్పడం కూడా జరిగింది.ఈ సందర్భంగా ప్రధానంగా ఫార్మా కంపెనీల వల్ల కలుగుతున్న పర్యావరణ నష్టం, విషవాయువుల వ్యాప్తి, భూగర్భ జలాల కలుషీకరణ, ప్రజల ఆరోగ్యంపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను లోతుగా విశ్లేషించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ జీవనాధారాలను, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చేస్తున్న న్యాయపోరాటానికి బలమైన మద్దతు అవసరమని స్పష్టం చేశారు.

**మీడియా పాత్రపై ముఖ్యాంశాలు:**మీడియా లేకపోతే ప్రజల సమస్యలు వెలుగులోకి రావు.మీడియానే ప్రజల గొంతుక.ఫోర్త్ ఎస్టేట్‌గా మీడియా ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రధాన శక్తి.పర్యావరణ అన్యాయాలను బయటపెట్టడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది.ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు తరాల జీవితం కోసం మీడియా నిరంతరం కృషి చేయాలి.ప్రజలు న్యాయపోరాటం చేస్తున్నప్పుడు, ఆ పోరాటానికి దిశానిర్దేశం ఇచ్చేది మరియు ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేది మీడియానే. ఫార్మా కంపెనీలు అభివృద్ధి పేరుతో వస్తున్నా, అవి పర్యావరణ ప్రమాణాలను పాటించకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తుతుందని స్పష్టంగా తెలిపారు.ఈ సమావేశంలో పలువురు నిపుణులు సూచించినది ఏమిటంటే ---అభివృద్ధి అవసరం ఉన్నా, అది పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకునేలా ఉండకూడదు. పరిశ్రమలు రావాలంటే కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు, పారదర్శకత, ప్రజల అనుమతి తప్పనిసరి.మొత్తంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది:ప్రజల ఆరోగ్యం ముందు, లాభాలు తరువాత.పర్యావరణ న్యాయం కోసం మీడియా–ప్రజలు కలసి ముందుకు సాగాలి.ఈ పోరాటంలో మీడియా పాత్ర గొప్పది, అవసరమైనది, బాధ్యతాయుతమైనది.పర్యావరణ పరిరక్షణే నిజమైన అభివృద్ధి అనే భావనతో అందరూ ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి టిపిజేఏసీ కో కన్వీనర్ కన్నెగంటి రవి , దిలీప్ కుమార్, కొండలరావు,నారాయణ రావు, డాక్టర్ ఎస్ కే హసీనా, డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు, ఆర్ ఎస్ శర్మ, పని కుమార్, అక్షదీప్ ఫౌండేషన్ సందీప్, దత్త చీఫ్ ఇంజనీర్, క్లైమేట్ చేంజ్ కారుణ్య, డాక్టర్ పి శ్రీనివాసరావు రవి పతి శిరీష్ కుమార్ మీ వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మిత్రులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు ఊషూ ఆటల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వేములకొండ అభిషేక్ గౌడ్.



**ఖమ్మం, ఫిబ్రవరి–22 నేటి మనదేశమ్,ప్రతినిధి** కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 20, 21 న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఊషు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ సబ్ జూనియర్ కేటగిరీలో 48 కేజీల విభాగంలో (గోల్డ్ మెడల్) ప్రథమ బహుమతి మరియు 20వేల రూపాయలు నగదు బహుమతి కూడా సాధించడం జరిగింది. అభిషేక్ గౌడ్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఉషా ఆటలో జాతీయ శిక్షకులు పి పరిపూర్ణాచారి దగ్గర శిక్షణ పొందుతూ ఉన్నాడు. అభిషేక్ గౌడ్ ఖమ్మం రోటరీ నగర్ లో ఖమ్మం పబ్లిక్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు అభిషేక్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిగా పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ ,మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఖమ్మం జిల్లా డివైస్ ఓ అధికారి సునీల్ కుమార్, ఊషు క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, గ్రామ పెద్దలు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి



**కామారెడ్డ్,ఫిబ్రవరి 22.(నేటి మనదేశమ్ (ప్రతినిధి)**జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశం లో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఆలయ ప్రవేశం వివాదం పేరుతో జరిగిన దాడి సంఘటన మనసును కలిచివేస్తోంది. చాకలి కులానికి చెందిన గణేష్,చంద్రకళ, మౌనికలపై జరిగిన క్రూర దాడి, అలాగే రెండు నెలల పసిబిడ్డ మృతి చెందినట్లు వినిపిస్తున్న వార్తలు అత్యంత హృదయ విదారకంగా ఉన్నాయి.ఈ దాడి ఘటనలో తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మధు రెడ్డి ఉన్నారని తెలుస్తోంది.ఇది కేవలం ఒక వ్యక్తిగత గొడవ కాదు,ఇది మన సమాజంలో ఇంకా బ్రతికే ఉన్న కుల అహంకారానికి నిదర్శనం.చట్టం ముందర ఎవరూ పెద్దవారు కాదు.దోషులు ఎవరైనా సరే, వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే మర్డర్ కేసు నమోదు చేయాలి.నిందితులను తక్షణం అరెస్ట్ చేయాలి.బాధిత కుటుంబానికి భద్రత,పూర్తి నష్టపరిహారం కల్పించాలి. ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి . ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక విచారణ జరిపించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్,రాము తదితరులు పాల్గొన్నారు.

# చందర్లపాడు పోలీసుల డ్రగ్స్‌పై దండయాత్రలో బయటపడిన గంజాయి రాకెట్...

పొలంలో గంజాయి సాగు గుర్తింపు
ఇద్దరు యువకుల పట్టివేతతో వెలుగులోకి అక్రమ వ్యవహారం
మహిళల వద్ద నుంచి 10 కిలోల గంజాయి స్వాధీనం
నలుగురు అరెస్ట్ -- రవాణా ముఠాపై లోతైన దర్యాప్తు



**నందిగామ ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలంలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు చేపట్టిన ప్రత్యేక దండయాత్రలో సంచలన విషయాలు వెలుగుచూశాయి. లక్ష్మీపురం గ్రామ శివారులో గంజాయి సాగు, నిల్వ, అమ్మకాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో చందర్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజనాల ధర్మరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. శనివారం నిర్వహించిన తనిఖీల్లో అక్రమ గంజాయి వ్యవహారం బట్టబయలైంది. గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గంజాయి తాగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా గ్రామ శివారులోని ఒక వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. వెంటనే పోలీసులు సూచించిన ప్రదేశానికి చేరుకుని సోదాలు నిర్వహించారు. అక్కడ పొలంలో గంజాయి మొక్కలు పెంచుతున్న ఆనవాళ్లు కనిపించాయి. నిన్న మధ్యాహ్నం సమయంలో గంజాయి మొక్కలను కోసి అదే పొలంలో ఆరబెట్టినట్లు పోలీసులు గుర్తించారు. కోసిన గంజాయిని ఎండబెట్టి సంచుల్లో నిల్వ ఉంచినట్లు తేలింది. ఈ వ్యవహారంలో గ్రామానికి చెందిన ఓ మహిళ కీలక పాత్ర పోషిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గత కొన్నేళ్లుగా గంజాయి సాగు చేసి రహస్యంగా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఆమెతో పాటు మరో మహిళ, ఇద్దరు పురుషులు ఈ అక్రమ కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు సమాచారం. మహిళలే సాగు, కోత, నిల్వ ప్రక్రియలను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడిలో భాగంగా మహిళల వద్ద నుంచి మొత్తం 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మాదకద్రవ్యాల విలువ లక్షల్లో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గంజాయిని సమీప పట్టణాలకు మరియు ఇతర ప్రాంతాలకు రవాణా చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ అక్రమ రవాణా వెనుక మరికొందరి ప్రమేయం ఉన్న అవకాశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. గంజాయి ఎక్కడి నుంచి విత్తనాలు తెచ్చారు? ఎవరికి సరఫరా చేస్తున్నారు? మరెక్కడైనా సాగు జరుగుతోందా? అనే అంశాలపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైతే ఇతర మండలాలు, జిల్లాలతో సమన్వయం చేసి విచారణ విస్తరించనున్నట్లు సమాచారం. డ్రగ్స్ నిర్మూలనపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని ఎస్ఐ రాజనాల ధర్మరాజు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి సాగు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలవకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ శివారుల్లో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చేందుకు చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసిన గంజాయిని సీజ్ చేసి సాక్ష్యాలుగా భద్రపరిచారు. లక్ష్మీపురం గ్రామంలో ఈ ఘటన కలకలం రేపింది. నందిగామ నియోజకవర్గంలో డ్రగ్స్‌పై దండయాత్రను మరింత ముమ్మరం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ సాగు, రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.

# లంచం కోసం డిమాండ్ చేసింది ఎస్ఐ... సస్పెండ్ కానిస్టేబులా!..



**నందిగామ ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వత్సవాయి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఉమామహేశ్వరరావుపై లంచం డిమాండ్ చేసినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తడంతో జిల్లా పోలీస్ కమిషనర్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. గోపినేనిపాలెం గ్రామానికి చెందిన బాధితుడు పోలీసుల వేధింపులు, లంచం డిమాండ్‌పై ఉన్నతాధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేయడంతో వ్యవహారం బహిర్గతమైంది. బాధితుడి ఆరోపణల ప్రకారం, ఒక కేసు విషయంలో తనపై అనవసర ఒత్తిడి తీసుకొచ్చి, కేసును సానుకూలంగా పరిష్కరించాలంటే డబ్బులు ఇవ్వాలని ఎస్ఐ ఉమామహేశ్వరరావు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు కూడా పాల్పడ్డారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే స్పందించారు. జిల్లా పోలీస్ కమిషనర్ ప్రాథమిక నివేదిక కోరగా, ప్రారంభ దర్యాప్తులో కొన్ని కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం. ముఖ్యంగా కానిస్టేబుల్ కొండలరావు ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించినట్లు ప్రాథమిక సాక్ష్యాలు బయటపడినట్లు తెలుస్తోంది. లంచం డిమాండ్ ప్రక్రియలో అతని పాత్ర ఉన్నట్లు ఆధారాలు సూచించడంతో వెంటనే శాఖాపరమైన చర్యలు ప్రారంభించారు. దీంతో కానిస్టేబుల్ కొండలరావును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తి స్థాయి విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఎస్ఐ ఉమామహేశ్వరరావుపై కూడా సమగ్ర విచారణ జరపాలని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజల విశ్వాసం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమని, దాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు నిరూపితమైతే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. బాధితుడు సమర్పించిన పత్రాలు, ఫోన్ కాల్ రికార్డులు, సందేశాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా చేయనున్నట్లు సమాచారం. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు నిర్ణయించబడతాయి. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజంగా లంచం డిమాండ్ జరిగితే దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ఇలాంటి ఘటనలపై పారదర్శకంగా విచారణ జరిపి నిజానిజాలు వెల్లడించాలని కోరుతున్నారు. ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో విచారణ వేగవంతం చేసిన అధికారులు త్వరలోనే పూర్తి నివేదిక సమర్పించనున్నారు. నివేదిక ఆధారంగా అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేసే అవకాశమూ ఉన్నట్లు సమాచారం. మొత్తంగా, వత్సవాయి పోలీస్ స్టేషన్‌లో వెలుగుచూసిన ఈ లంచం ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. విచారణ పూర్తయ్యే వరకు అందరి దృష్టి ఈ కేసుపైనే నిలిచింది. పోలీసు శాఖలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం ఎంత ముఖ్యమో ఈ ఘటన మళ్లీ గుర్తు చేసింది.

# వైసీపీ నేతలకు సిగ్గుంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి

- క్రికెట్ చూడ్డానికి సొంత డబ్బుతో వెళ్తే వైసీపీ నేతలకు నొప్పెందుకు?
- పేదల సొమ్ముతో జల్సాలు చేసిన జగన్ రెడ్డి కూడా మాట్లాడడం హాస్యాస్పదం
- పేర్ని నానిని బందరులో పిచ్చి కుక్కలు కూడా పట్టించుకోవు
- లోకేశ్, చంద్రబాబు గురించి అడ్డగోలుగా వాగితే ఉపేక్షించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్.



**మచిలీపట్నం ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రజలు చిత్తుగా ఓడించినా, వారి అరాచకాలన్నీ చూసి ప్రజలు చీదరించుకుంటున్నా.. ఇంకా వైసీపీ నాయకులు బరితెగించి మాట్లాడుతున్నారు. బందరులో పిచ్చికుక్క కరిచిన పేర్ని నాని ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. ఏదో ఒకటి వాగి సోషల్ మీడియాలో పెట్టి హడావుడి చేయడం తప్ప చేసిందేమీ లేదు. నారా లోకేశ్, నారా చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత కూడా పేర్ని నానికి లేదు. ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడి పారిపోయిన వ్యక్తి పేర్ని నాని. కొడుకుని నిలబెడితే 50 వేల భారీ తేడాతో ఓడించారు. బందరు ప్రజలు కాదు కదా.. బందరులోని పిచ్చి కుక్కలు కూడా పేర్ని నానిని పట్టించుకోవు. నారా లోకేశ్ కి క్రికెట్ అంటే ఇష్టం. స్వయంగా చూడ్డానికి సొంత ఖర్చులతో వెళ్లారు. అందులో తప్పేంటి.? అదేమైనా మీలా గంట అరగంట, సుకన్య అనే లాంటి దిక్కుమాలిన కార్యక్రమాలు కావు కదా? క్రికెట్ బెట్టింగులు, పేకాట క్లబ్బులో కాదు కదా? బోర్డింగ్ పాసులు చూపించాలని అడగడానికి సిగ్గనిపించడం లేదా? గూగుల్ సంస్థను దేశంలో ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినా ఏపీకి తీసుకొచ్చిన వ్యక్తి నారా లోకేశ్. అలాంటి వ్యక్తి గురించి, అతని వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకునేది లేదు. తిరుపతి లడ్డూలో చేయాల్సిన ఘోరాలన్నీ చేశారు. మీరు పొర్లు దండాలు పెట్టినా గానీ కాలం నుండి తప్పించుకోవడం సాధ్యం కాదు. పేదలకు చెందిన 8000 బస్తాల పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసి, డబ్బులు కట్టేశాను కదా అని చెప్పిన నీకు లోకేశ్ గారి గురించి మాట్లాడే అర్హత ఉందా? గత ఐదేళ్లలో సుమారు రూ.250 కోట్ల ప్రజా సొమ్మును జగన్ రెడ్డి సొంత పర్యటనల కోసం వాడుకున్నట్లు ఆర్టీఐ ద్వారా తెప్పించిన సమాచారంలో ఉంది. వ్యక్తిగత పర్యటనల పేరుతో లండన్ పర్యటనలన్నీ ప్రజల సొమ్ముతోనే చేశారు. 2019-20లో రూ.31.43 కోట్లు, 2020-21లో రూ.43 కోట్లు, 2021-22లో రూ.49.45 కోట్లు, 2022-23లో రూ.47.18 కోట్లు, 2023-24లో రూ.50 కోట్లు మొత్తంగా రూ.222.85 కోట్లు విదేశీ పర్యటనల పేరుతో ఖర్చు చేశారు. ఫిక్సిడ్ వింగ్ విమాన సంస్థకు రూ.112.50 కోట్లు, హెలికాప్టర్ రైడ్లకు రూ.87.02 కోట్లు చొప్పున ఖర్చు చేశారు. తాడేపల్లి నుండి తెనాలి వెళ్లడానికి కూడా హెలికాప్టర్ వాడినోళ్లు.. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారు కాస్త ఇంగితంతో మాట్లాడాలి. ముఖ్యమంత్రి గురించి కూడా ఏకవచనంతో (మీ బాబు) అంటూ మాట్లాడుతున్నాడు. మేము అలా మాట్లాడలేం అనుకుంటున్నారా? సొంత బాబాయిని అత్యంత కిరాతకంగా బాత్రూంలో హత్య చేసి, అధికారాన్ని అడ్డం పెట్టుకుని నిందితులను కాపాడారు. ఇంతటి క్రూరమైన జగన్ రెడ్డి.. బాబాయి హత్యను చంద్రబాబు పైకి నెట్టే ప్రయత్నం చేశారు. ప్రజలు చీదరించుకుని 151 సీట్ల నుండి 11 సీట్లకు తొక్కి పెట్టినా ఇంకా బుద్ధి రాకుండా పోయింది. 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని వినియోగించి 20 కోట్లకు పైగా లడ్డూలు తయారు చేసి స్వామి వారి పవిత్రతను దెబ్బతీశారు. వారి తప్పుని తప్పించుకోవడానికి హెరిటేజ్‌పై విమర్శలు చేసి కోర్టులో మొట్టికాయలు తిన్నారు. గత ఐదేళ్లలో సాక్షి పత్రికకు యాడ్స్ రూపంలో రూ.200 కోట్లు దోచిపెట్టారు. సచివాలయాలకు సాక్షి పేపర్లు సరఫరా చేసి రూ.150 కోట్ల ప్రజాధనం దోచిపెట్టారు. సొంత కంపెనీలకు లీజులు కట్టబెట్టారు. చంద్రబాబు ఏ రోజు కూడా హెరిటేజ్‌తో ప్రభుత్వానికి ఎలాంటి ఒప్పందాలు చేసుకున్న దాఖలాలు లేవు. ఎంతో నిబద్ధతతో, విలువలతో చంద్రబాబు పని చేస్తున్నారు. చివరికి బిల్ గేట్స్ ఏపీకి రావడాన్ని కూడా విమర్శిస్తున్నారంటే ఈ వైసీపీ నాయకులకు బ్రెయిన్స్ ఉన్నాయో లేదో అర్థం కావడం లేదు. పాతికేళ్ల క్రితం బిల్ గేట్స్ రాకతో హైదరాబాద్ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో అంతా చూశాం. ఇప్పుడు గేట్స్ సంస్థ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయంలో సహకారం అందించేందుకు ముందుకు వస్తే.. విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్ల పాలనలో దోపిడీలు, దుర్మార్గాలకు పాల్పడ్డారు. ఇప్పుడు అభివృద్ధి చేస్తుంటే.. చూసి ఓర్వ లేక కుట్రలు చేస్తున్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా గెలిపించిన ప్రజల్ని మోసం చేస్తున్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం రాష్ట్రాన్ని ఎలా బాగు చేయాలి, ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తోంది. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని తపిస్తున్నాం. జగన్ రెడ్డికి వెంకటేశ్వర స్వామివారిపై నమ్మకం లేదు. అన్యమతస్తుడని ఒప్పుకున్నాడు. అలాంటి వ్యక్తికి వెంకటేశ్వర స్వామి వారి గురించి మాట్లాడే కనీస అర్హత లేదు. కౌన్సిల్‌లో కొందరు, బయట మరికొంత మంది పిచ్చి కుక్కలు మొరుగుతున్నాయి.

# నందిగామకు కొత్త దిశ...

ఇన్‌చార్జ్ ఏసిపిగా లలిత కుమారి బాధ్యతలు...




**నందిగామ ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** విజయవాడ టాస్క్‌ఫోర్స్‌లో కఠిన విధులు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందిన అధికారి లలిత కుమారి ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఇన్‌చార్జ్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విజయవాడ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన సమయంలో ఆమె అనేక సున్నిత కేసులను సమర్థవంతంగా పరిష్కరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, గ్యాంగ్ కార్యకలాపాలు, మోసపూరిత కేసులపై కఠిన చర్యలు తీసుకుని తనదైన ముద్ర వేశారు. క్రమశిక్షణ, చురుకుదనం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చే అధికారిగా ఆమెకు మంచి పేరు ఉంది. నందిగామ ఉపవిభాగం వ్యూహాత్మకంగా కీలక ప్రాంతం కావడంతో ఇక్కడ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరం. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞురాలైన లలిత కుమారిని ఇన్‌చార్జ్ ఏసిపిగా నియమించడం పోలీసు వర్గాల్లో కీలక నిర్ణయంగా భావిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల భద్రతే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఎలాంటి రాజీ ఉండదని, నేర నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు ప్రజలతో సమన్వయం పెంచి కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఆమె భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతలో చట్టపరమైన చైతన్యం పెంపొందించనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు యంత్రాంగంలో ఈ నియామకం ఒక ముఖ్యమైన మార్పుగా పరిగణించబడుతోంది. లలిత కుమారి నాయకత్వంలో నందిగామలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రెజరీస్, అకౌంట్స్ గెజిటెడ్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి

ట్రెజరీ, అకౌంట్స్ అధికారుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తా
– సంఘ అధ్యక్షుడు కే. రాజకుమార్,
కార్యదర్శి డిజే. సంపత్ కుమార్



**మచిలీపట్నం/విజయవాడ ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ మరియు అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ ఎన్నికలు ఆదివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాలోత్సవ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి జి. నాగసాయి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ (సహకార శాఖ) పర్యవేక్షణలో పారదర్శకంగా, సజావుగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన గజిటెట్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సంఘ ఐక్యతను చాటారు. లినూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కే. రాజకుమార్ మాట్లాడుతూ...లి ట్రెజరీ మరియు అకౌంట్స్ శాఖల ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు తన వంతు నిస్వార్థంగా కృషి చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగుదల తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరిపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి.జె. సంపత్ రావు మాట్లాడుతూ...లి సభ్యుల ఐక్యతే సంఘ బలమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రెజరీ మరియు అకౌంట్స్ అధికారుల సమస్యల పరిష్కారానికి సంఘం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. సేవా పరమైన అంశాల్లో పారదర్శకత, సమర్థత, సభ్యుల న్యాయ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం:
కె. రాజ్ కుమార్ -- అధ్యక్షుడు
కె. శ్రీనివాసరావు -- అసోసియేట్ అధ్యక్షుడు
ఎండీ. మజహర్ బేగ్ -- ఉపాధ్యక్షుడు
పి.వి. నారాయణ -- ఉపాధ్యక్షుడు
సీ హెచ్. శ్రీనివాసులు -- ఉపాధ్యక్షుడు
కె. బరద్వాజ -- ఉపాధ్యక్షుడు
డి. కృష్ణం రాజు -- ఉపాధ్యక్షుడు
బి. జ్యోతేశ్వరరావు -- ఉపాధ్యక్షుడు
జి. నిర్మలమ్మ -- ఉపాధ్యక్షురాలు (మహిళ)
డి.జె. సంపత్ రావు -- ప్రధాన కార్యదర్శి
కె. రాజు -- ఆర్గనైజింగ్ కార్యదర్శి
పి. శ్యామ్ ప్రసాద్ -- కార్యదర్శి
పి. పార్థ సారథి -- కార్యదర్శి
ఇ. సుబ్బా రాయుడు -- కార్యదర్శి
కె.వి. సురేష్ బాబు -- కార్యదర్శి
ఎస్.కె. మక్సూద్ -- కార్యదర్శి
బి. రవీంద్ర రెడ్డి -- కార్యదర్శి
పి. మాధవి -- మహిళ కార్యదర్శి
ఎం. రాజ్యలక్ష్మి -- ట్రెజరర్

# అప్పులేనా సంపద సృష్టి?

ప్రభుత్వంపై ఎమ్మెల్సీ అరుణకుమార్ ఫైర్...




**నందిగామ ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నందిగామలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పులు చేయకుండా రాష్ట్రానికి సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే భారీ స్థాయిలో అప్పులు చేయడం ప్రారంభించారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం సుమారు రూ.3,17,000 కోట్ల మేరకు అప్పులు చేసిందని అరుణకుమార్ ఆరోపించారు. ఈ అప్పుల ప్రభావం భవిష్యత్ తరాలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఆర్థిక క్రమశిక్షణ పాటించడం అవసరమని పేర్కొన్నారు. రైతులు, ఉద్యోగులు, మధ్యతరగతి వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గమనించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందిగామ పోలీసులు ఇంత నిర్లక్ష్యమా...




**నందిగామ ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఫోన్ పోయిన ఒక వ్యక్తి తన మొబైల్ ఫోన్ లొకేషన్‌కు సంబంధించిన ట్రేస్‌బిలిటీ వివరాలు సంవత్సరం క్రితమే నందిగామ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అందజేశానని తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించానని ఆయన పేర్కొన్నారు. అయితే, ఏడాది గడిచినా తన కేసులో ఎలాంటి పురోగతి లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, అధికారిక వెబ్‌సైట్‌లో 2025 ఫిబ్రవరి 9న తన ఫోన్‌కు సంబంధించిన బ్లాకింగ్ రిక్వెస్ట్ విజయవంతంగా ప్రాసెస్ అయినట్లు చూపిస్తోంది. సంబంధిత వ్యవస్థ ద్వారా ఫోన్ ట్రేస్‌బిలిటీ రిపోర్ట్ కూడా స్పష్టంగా పోలీస్ స్టేషన్‌కు చేరినట్లు సమాచారం ఉందన్నారు. అయినప్పటికీ, ఆ వివరాల ఆధారంగా ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. ఫోన్ లొకేషన్ వివరాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఆధారంగా తీసుకుని చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని బాధితుడు అభిప్రాయపడ్డారు. కేసు పురోగతి గురించి తెలుసుకోవడానికి పలుమార్లు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించినప్పటికీ సరైన సమాధానం రాలేదని చెప్పారు. ప్రతి సారి విచారణ కొనసాగుతోందని మాత్రమే చెప్పి పంపిస్తున్నారని వాపోయారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్ లొకేషన్, ట్రేస్‌బిలిటీ వంటి వివరాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో కూడా తన కేసు ముందుకు సాగకపోవడం నిరాశ కలిగిస్తోందని బాధితుడు పేర్కొన్నారు. ఫోన్‌లో వ్యక్తిగత మరియు ఆర్థిక సంబంధిత సమాచారం ఉండటంతో ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు .తన ఫిర్యాదుపై తక్షణ చర్యలు తీసుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ప్రజల సమస్యలపై వేగంగా స్పందించడం ద్వారా మాత్రమే పోలీసులపై నమ్మకం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రంగా అభిమానికి బుల్లెట్ ధర్మారావు ఆర్థిక సహాయం.



**మచిలీపట్నం ఫిబ్రవరి 22 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణాజిల్లా మచిలీపట్నం నియోజకవర్గం బందరు మండలంలోని పోతేపల్లి గ్రామం నందు వంగవీటి మోహన రంగా కి, పవన్ కళ్యాణ్ కి వీరాభిమాని ఐన కటికల సుబ్బారావుకు చెందిన ఇల్లు గ్యాస్ లీకేజీ వలన అగ్నికి ఆహుతి కాగా ఆ ఇంటిలోని వస్తువులు , సర్టిఫికెట్లు ,బట్టలు అన్నీ పూర్తిగా తగలబడ్డాయి. సుబ్బారావు కు భార్య,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా ఆయనకు రాధా రంగా మిత్రమండలి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఁ జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు ఆర్థిక సాయం చేశారు. ఇంటి పునర్నిర్మాణం కోసం 10,116 రూపాయలను కుటుంబ సభ్యులకు సహాయాన్ని అందించారు..ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ రంగా ఎవరు కష్టాలు ,ఆపదలో ఉన్నా వారిని ఆదుకోవాలనేది రంగా ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడుగు ఉమాదేవి, కొక్కు ప్రభావతి, సామినేని మల్లిక, శ్రీపతి చంద్రం, నూకల రమేష్ బాబు, తోట రాజేష్ , వేముల వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు,మత్తి వెంకటేశ్వరరావు, వల్లభుని శేఖర్, ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, వన్నెంరెడ్డి ప్రసాద్, సూరిశెట్టి హరికృష్ణ, మట్టా దత్తుడు,తలారి నాగమల్లేశ్వరరావు,విన్నకోట సుబ్బారావు, కొక్కు మహేష్, ముంగాడ బాలా కుమారి,యడ్ల అపాయమ్మ, జూపూడి శాంతా కుమారి, అమ్ముల కళ్యాణి, వెన్న నాగ ఫణి కుమార్, బాకీ విజయ్ కుమార్,కాగిత కాశయ్య, తదితరులు పాల్గొన్నారు..

## నేటి నుండి వారం రోజులపాటు రెండవ దశ అరైవ్ అలైవ్ -2026 కార్యక్రమం నిర్వహణ

**రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం- జిల్లా ఎస్పీ నితిక పంత్**



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల ప్రాణ భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని "అరైవ్ అలైవ్ -- 2026" రెండవ దశ కార్యక్రమాన్ని నేటి నుండి వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టబడుతుందని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల తగ్గింపు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, సురక్షిత ప్రయాణ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ క్యాంపెయిన్ 22 ఫిబ్రవరి 2026 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు మొత్తం ఏడు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్య కూడళ్ల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.లేన్ డిసిప్లిన్ డ్రైవ్‌లో భాగంగా తప్పుగా ఓవర్‌టేకింగ్ చేసే వాహనాలపై కఠిన తనిఖీలు నిర్వహించి, ఎడమ లేన్ డ్రైవింగ్‌ను తప్పనిసరిగా అమలు చేస్తామని తెలిపారు. హెల్మెట్ అమలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లు నిర్వహించి, పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సీట్‌బెల్ట్ అమలు కార్యక్రమంలో భాగంగా ప్రధాన కూడళ్లలో నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపరాదనే అంశంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన శనివారం తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందించారు.మొత్తం 3 లక్షల 98 వేల విలువ గల 10 చెక్కులు పంపిణీ చేసారు.సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,వైస్ చైర్మన్ విలాస్ పటేల్ సవాపురే,మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే,జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి,అల్చెట్టి నాగన్న, శ్రీలేఖ,ఇందూర్ వామన్,భీమనవేణి రాములు యాదవ్,ఓరగంటి రఘు, మామిల్ల భూమయ్య,మహమ్మద్ రఫీక్,సాహెబ్ రావు,స్వప్నిల్, లస్మన్న,అతిక్,చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఆదర్శంగా తీసుకోవాలి

**ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఎం ఆకాష్, వైస్ చైర్మెన్ ఎండీ అహ్మద్**



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** భారత స్వాతంత్ర సమరయోధుడు , దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఎం ఆకాష్, వైస్ చైర్మెన్ ఎండీ అహ్మద్ పిలుపునిచ్చారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68వ వర్ధంతి కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ఈ సంధర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమాల సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జైలు శిక్షల జీవితం పదేండ్ల ఏడు మాసాల పాటు దేశంలోని వివిధ జైళ్ళలో జీవనం సాగిందని తెలిపారు. హిందూ-ముస్లింల మధ్య ఐక్యత కోసం తీవ్రంగా కృషి చేస్తున్న మౌలానా 'స్వరాజ్యం' సాధన కంటే ఈ దేశంలోని హిందూ-ముస్లింల ఐక్యతను సాధించడం అత్యంత ప్రధానమని ప్రకటించాలని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలు చేశారని, ఈనాడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్-సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా ఆజాద్ పునాదులు వేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. నేటి యువతకు ఆయన ఆదర్శమూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ సాలం బిన్ అహ్మద్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఆన్సర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, నాయకులు సయ్యద్ నిసార్, అమర్ బీన్ అహ్మద్, జాకీర్, ఇమ్రాన్, అబ్బు, నాయకులు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరా సుక జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్ లో ఆదివారం హీరాసుక జయంతి వేడుకలను ఆసిఫాబాద్ గ్రామ పటేల్ కుర్సింగ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా జెండా పూజ నిర్వహించి సమావేశానికి హాజరు అయిన అందరి సమక్షములో జిల్లా నూతన కమిటీ ఎన్నికల గురించి చర్చించి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై చర్చించనైనది. త్వరలోనే జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడానికి తీర్మానించనైనది ఈ కార్యక్రమంలో ఆదివాసి పర్ధాన్ సంఘం రాష్ట్ర సలహాదారు నైతం రాంచందర్ , వైస్ ప్రెసిడెంట్ పెందోర్ ధర్మ, వివిధ గ్రామాల కులపెద్దలు ఉద్యోగులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దోనూరు లో నిర్మించిన నూతన ఆలయం ప్రారంభోత్సవానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంత్రి మంజూరి**





**ధర్మపురి,ఫిబ్రవరి 22(నేటి మన దేశమ్ ప్రతినిధి):** ధర్మపురి మండలం దోనూరు గ్రామంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత రామచంద్ర స్వామి వారి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అలాగే పట్టణంలోని గోదావరి నది ఒడ్డున నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆలయం వద్ద శ్రీ గురుభ్యోనమః హరిః ఓం బోరు బావి తవ్వించడంతో పాటు ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని కోరారు. గంగమ్మ తల్లి ఆలయం వద్ద బోరుబావి తో పాటు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు సమకూర్చుతనని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

## అంబేద్కర్ పరీక్షల నిర్వహణ అమోఘం

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి**




**కోరుట్ల/మెట్ పల్లి,ఫిబ్రవరి 22(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:ఈ నెల 17 వ తేదీ నుంచి ప్రారంభమైన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ (జేడి) డాక్టర్ రాజేందర్ రెడ్డి కితాబిచ్చారు. నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల-అంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని (46) ఆదివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రెగ్యులర్ పరీక్షల మాదిరి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను నిర్వహిస్తున్నారని,అందువల్ల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెరగడంతో పాటు పోటీ పరీక్షలలో పాల్గొనడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ అధ్యయన కేంద్రంలో పరీక్షల నిర్వహణ పటిష్టంగా ఉందని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతున్నారని, రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగా పరీక్షలు రాస్తున్నారని ఆయన కొనియాడారు.పరీక్షల నిర్వహణ పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, కళాశాల అంబేద్కర్ కో -ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ లను జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈయన వెంట సిబ్బంది కొమురయ్య , కళాశాల పరీక్షా కేంద్రం పరిశీలకులు సత్యనారాయణ ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీరప్ప కామరతీ కళ్యాణం

**- కార్యక్రమంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి**



**సిద్ద్‌పేట, ఫిబ్రవరి 22 నేటి మన దేశమ్** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో పెద్ద పండుగ సందర్భంగా బీరప్ప కామరతీ కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొనగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వంగ రాజేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధి, ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దుంపటి యాదగిరి, దుంపటి ప్రవీణ్, కరికే మల్లేశం, దుంపటి అనిల్, దుంపటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభం..

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ , ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుంచి యథావిధిగా తిరిగి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులు సమర్పించదలిచిన వారు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై నేరుగా అధికారులకు తమ దరఖాస్తులను అందజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లావాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కామారెడ్డి లో కాంగ్రెస్ నాయకుల దాడీని ఖండిస్తున్నాం.ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుడు దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా దర్యాప్తు చేయాలని రాష్ట్రంలో బీజేపీ నాయకులు పైన దాడులు ఒక ఫ్యాషన్‌లా మారిపోవడం అత్యంత ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై దాడి చేయడం అనేది చట్ట విరుద్ధమే కాకుండా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.హిందువులు పూజలు చేయడం,హిందూ భక్తి గీతాలు వినిపించడం కూడా తప్పుగా చూపించే పరిస్థితి రాష్ట్రంలో నెలకొనడం దురదృష్టకరమని అన్నారు.ప్రతి ఒక్కరికీ తమ మతాచారాలు స్వేచ్ఛగా ఆచరించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు.రాష్ట్ర పోలీసులు చట్టం,శాంతి భద్రతలను కాపాడే బాధ్యతను నిష్పాక్షికంగా నిర్వర్తించాలని,ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆయన కోరారు.బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని, కాంగ్రెస్ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పాయల్ శంకర్ హెచ్చరించారు.కార్యక్రమంలో.. వేదవ్యాస్,కృష్ణయాదవ్,సతీష్ , పోసాలు,గంట జీవన్,భీమ్చుంద్ రెడ్డి,రాము,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు.డిఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి.



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** జిల్లాలో ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు పట్టణంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే రాయితీ బియ్యం సరఫరా చేయాలని, ఇతరులకు విక్రయించడం లేదా బ్రోకర్లతో కుమ్మక్కై దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రాయితీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి మార్కెట్‌లో విక్రయించే బ్రోకర్లపై బైండోవర్ చర్యలు తీసుకుని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు.పదేపదే నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ముఖ్యంగా ప్రజలు రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్రోకర్లకు విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.ఒకవేళ బ్రోకర్లు కొనుగోలు చేసిన ప్రజల పేర్లు తెలియజేస్తే వారిపై సైతం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిటి ఎన్ఫోర్స్మెంట్ మహేష్ ,వన్టౌన్ సీఐ బి.సునీల్ కుమార్ విమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ఎస్సై రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచయ్య కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సాయం

**సిద్ద్‌పేట, ఫిబ్రవరి 22 నేటి మనదేశమ్** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన కర్రే పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్ వంగ రాజేశ్వర్ రెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుతూ తక్షణ సాయంగా రూ.5,000/- (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్ గారు, ఒగ్గు మురళి, అనిల్, కనకయ్య, రామగళ్ళ రాజేష్, రామగళ్ళ మధు రాజు, వి.ఆర్.ఆర్ టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో వైశ్యరాజు జువెల్లర్స్ కొత్త షోరూమ్ ఘన ప్రారంభం







**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** ఆకర్షణీయమైన ఆభరణాల కలెక్షన్లు మరియు ప్రత్యేక ప్రారంభ ఆఫర్లతో, వైశ్యరాజు జువెల్లర్స్ హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రోడ్డుపై తమ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ షోరూమ్‌ను ప్రముఖ సినీ నటి అనుపమ పరమేశ్వరన్ గారు ప్రారంభించారు. తొలి కొనుగోలును శ్రీ జామి భోజరాజు గారు చేయడం ద్వారా ఈ కార్యక్రమం మరింత విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైశ్యరాజు భద్రగిరి రాజు గారు, హైదరాబాద్‌లో తమ రెండవ శాఖను ప్రారంభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి కస్టమర్‌ను ఆకట్టుకునే అద్భుతమైన డిజైన్లు మరియు విస్తృతమైన కలెక్షన్లు షోరూమ్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అన్ని 22 క్యారెట్ బంగారు ఆభరణాలపై కస్టమర్లు కేవలం 6% ఫ్లాట్ వేస్టేజ్ తో కొనుగోలు చేయవచ్చు. ఐజిఐ సర్టిఫైడ్ వజ్రాలు వివిఎస్ క్లారిటీ మరియు ఇఎఫ్ కలర్‌తో కారెట్‌కు రూ. 49,500 నుండి అందుబాటులో ఉన్నాయి. సాధారణ వెండి వస్తువులపై వేస్టేజ్ లేదు, మేకింగ్ ఛార్జీలు లేవు, అలాగే జీఎస్‌టి ను కంపెనీ భరిస్తుంది. అదనంగా, వెండి కొనుగోళ్లపై కిలోకు రూ. 15,000 వరకు ప్రత్యేక తగ్గింపు కూడా పొందవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. కస్టమర్లు షోరూమ్‌ను సందర్శించి, ఆకర్షణీయమైన ఆఫర్లు మరియు ప్రత్యేక డిజైన్లతో కూడిన ఎక్స్‌క్లూజివ్ కలెక్షన్లను పరిశీలించవలసిందిగా ఆహ్వానించబడుతున్నారు. వైశ్యరాజు జువెల్లర్స్ ఇప్పుడు దిల్‌సుఖ్‌నగర్ ప్రజలకు మరింత చేరువైంది. ఈ కార్యక్రమానికి చైర్మన్ శ్రీ వైశ్యరాజు ఫల్గునరాజు గారు, డైరెక్టర్లు శ్రీ వైశ్యరాజు నరేష్ రాజు గారు మరియు శ్రీ వైశ్యరాజు కిరణ్‌కుమార్ రాజు గారు కూడా హాజరయ్యారు.

## సింగెట్ కంపని వారి అద్వరంలో మామిడి రైతుల అవగాహన సదస్సు



**మందమర్రి ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** మామిడి రైతులు మామిడితోటలలో ఇప్పుడు ప్రధానంగా ఎదురోంటున్న సమస్యలు వాటికి సింగెంట్ కంపెనీ వారు రైతులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ మేనేజర్ మృదుల టెరిటరీ మేనేజర్ వినోద్ ఎస్ ఓ రాజేష్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల కు కంపెనీ మందుల ద్వారా పరిష్కారం ఉంటుంది అన్నారు రైతులు మామిడి పూత మాడడానికి పిందా నల్లబడిరాలడానికి. మరియు తామర పురుగు కొరికితినే పురుగు తేనె మంచు పురుగు నివారణకు సింగెంట్ కంపెనీలో సిమోడిస్ అనే మందును 0.5.మీ లీ కలుపుకొని పిచికారి చేయడం వల్ల తెగులు తగ్గుతాయి బూడిదగా తెగకు మీరావిస్ డుయో వాడితే తెగలు నివారించవచ్చు అని రైతులకు వివరించారు తమ కంపెనీ రైతుల కోసంసలహాలు సూచనలు అందిస్తాము అన్నారు ఈ సదస్సులో కంపెనీ ప్రతినిధులు మామిడి గట్టు ఆవిడం గంగారం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి

*రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి*

*ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి*

*ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి*



**ఖమ్మం,ఏదులాపురం,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన: ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



**సిద్ధిపేట ఫిబ్రవరి 22 నేటి మనదేశమ్ ప్రతినిధి :** సిద్దిపేట రాజీవ్ రహదారిపై పొన్నాల ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ పాల్గొని ప్రయాణికులకు కీలక సూచనలు చేశారు, 50 సంవత్సరాల వయస్సు గల ఒక ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణించడం గమనించిన ట్రాఫిక్ ఏసిపి శ్రీ సుమన్ కుమార్ ఆయనను అభినందించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూప్రమాదాలను తగ్గించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే ఉద్దేశంతో ARRIVE ALIVE కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. ముఖ్యంగా హైవేలపై ప్రయాణించేటప్పుడు లైన్ డిసిప్లిన్ పాటించడం వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అజాగ్రత్తగా ఓవర్‌టేకింగ్ చేయడం ప్రాణాంతకమని, సరైన సంకేతాలు ఇవ్వకుండా దిశలు మార్చవద్దని హెచ్చరించారు. అతివేగం కన్నా గమ్యం చేరడం ముఖ్యమని, 'అరైవ్ అలైవ్' నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ గారితో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన ఎమ్మెల్యే.. పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 22: పినపాక (నియోజకవర్గం నేటి మన దేశమ్ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామానికి చెందిన సోడే వెంకటమ్మ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా పరిశీలించారు. గృహ నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకొని, పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేయడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇల్లు పూర్తయ్యే వరకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో...మండల కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు , మట్టా వీరభద్రారెడ్డి , బూరెడ్డి వెంకటరెడ్డి , మాదినేని రాంబాబు , సుబ్బారావు , సోడే వెంకటేశ్వర్లు గారు, బాలిన మల్లేష్ , తెల్లం వీరభద్రం గారు, వేముల విజయ్ , తాటి రాంబాబు , బండారు వెంకటేశ్వర్లు , నూకల సంపత్ , కంబాల వెంకన్న , ఆవుల వెంకన్న , పర్శబోయిన సోమలింగం , సోడే నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ తో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణితో పాటు అన్ని మండల కేంద్రాల్లోని ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో 'ప్రజావాణి' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, మండల కేంద్రాల్లోని సమాచార సహాయక కేంద్రం ద్వారా డిజిటల్ పద్ధతిలో ఫిర్యాదులను నమోదు చేసి రసీదు పొందవచ్చని, సంబంధిత అధికారులను నేరుగా కలిసి సమస్యలను వివరించవచ్చని ఆయన పేర్కొన్నారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై అధికారులు 30 రోజుల్లోగా పరిష్కార నివేదిక సమర్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. కార్యాలయాలకు వెళ్లలేని వారు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, భూమి, తాగునీరు వంటి ఇతర సమస్యల పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా

## కలిసిన ఆర్గానిక్ పంటసాగు రైతులు...!!

*మాజీ ఉప సర్పంచ్ " పోతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లను కలిసిన ఆదర్శ రైతులు*



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 22: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** మణుగూరు క్యాంపు కార్యాలయం:- పినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు ని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులులక్ష్మీపురం పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి నేతృత్వంలో ఆర్గానిక్ పంటలసాగు ద్వారా గుర్తింపు పొందిన ఆదర్శ రైతులు నిన్నటిదినాన మణుగూరులోని క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.- ఈ సందర్భంగా ఆర్గానిక్ పంటలసాగు- పండించే విధానం,పంటల దిగుబడి- తద్వారా పొందే మెరుగైన ఫలితాలు, వాటి ఉపయోగాలు వంటి విషయాలపై ఆదర్శ రైతులైన యారం లక్ష్మీరెడ్డి, మేడిపల్లి ఉదయ్ గార్లతో కలిసి వివరిస్తూ పంటలను సందర్శించాలని కోరగా....రైతుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే స్వయంగా తానేవచ్చి పంట సాగు విధానాలను వీక్షిస్తానని రైతుకు మేలుకలిగేలా, మనవాళికి లబ్దిచేకూరే ఆరోగ్య వంతమైన ఆర్గానిక్ సాగు పంటలను ప్రోత్సాహించాలని రైతులకు ఓ సూచనప్రాయంగా తెలిపిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలోమోరంపల్లి బంజర గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వీరారెడ్డి , గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని బోరంచు శ్రీకాంత్ రెడ్డి




**ఆదిలాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులైన బండారి అనూష సతీష్ ప్రమాణ స్వీకార కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై చైర్మన్ దంపతులని సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. అలాగే నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు అభినందనలు తెలిపి వారిని సన్మానించడం జరిగింది. నూతన చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి కృషిచేస్తూ స్మార్ట్ సిటీ కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. మహారాష్ట్ర కిన్వాట్ లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోరంచు కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,రేండ్ల రాజన్న ,అడెల్లు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,అలీం,సమ్ము ,రహీం తదితరులు పాల్గొన్నారు.

## హిందువులకు రక్షణ కరువు -ఎమ్మెల్యే పాయల్ శంకర్ హౌస్ అరెస్ట్



**అదిలాబాద్ ఫిబ్రవరి 22 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** నిన్న కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయడానికి ప్రయత్నించిన గుండాలను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సందర్భంలో,ఈరోజు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని పోలీసులు ఆయన క్యాంపు కార్యాలయంలో హౌస్ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండనీయమని తెలియజేస్తున్నాము ప్రజాస్వామ్య పద్ధతిలో స్పందించిన ఒక ప్రజాప్రతినిధిని ఇలాంటి చర్యలకు గురిచేయడం అన్యాయం. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసు శాఖ నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన సమయంలో,ఒకపక్షంగా వ్యవహరించడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తుంది. నిన్న జరిగిన ఘటనపై అసలు దోషులపై చర్యలు తీసుకోవాల్సిన బదులు,ప్రశ్నించిన వారినే నిర్బంధించడం సరైంది కాదని పేర్కొంటున్నాము. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల బాధ్యత. ఎలాంటి పక్షపాతం లేకుండా చట్టాన్ని అమలు చేయాలని,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజాస్వామ్య పరిరక్షణలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తున్నాము. వీడుతో బీజేపీ నాయకులు ముకుంద,శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బాల్కొండ ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్):** కమ్మర్పల్లి మండలం, కెసిఆర్ కాలనీకి చెందిన 75 ఏళ్ల ఎర్రోళ్ల లస్మయ్య తన టీవీఎస్ ఎక్సెల్ బండిపై కమ్మర్పల్లి నుండి కెసిఆర్ కాలనీకి తిరిగి వస్తుండగా, చీఎ-63 రోడ్డుపై కెసిఆర్ కాలనీ కమాన్ సమీపంలో ఉదయం సుమారు 11:40 గంటల సమయంలో మోర్తాడ్ వైపు నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన టాటా టిగోర్ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లస్మయ్య తలకు, కాళ్లకు, దవడకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com